పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 122 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 03-8-2026 పేజీలు 12 వెల 5/-

## ఎంపీ పప్పు యాదవ్‌పై హత్యాయత్నం?..

**ఢిల్లీ పోలీసుల అదుపులో నిందితుడు..**




**న్యూఢిల్లీ:మీడియా టుడే** బిహార్‌లోని పూర్ణియా స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్‌పై హత్యాయత్నం జరిగింది. ఢిల్లీలోని తన నివాసంలో ఆయన ఇవాళ (ఆదివారం) మీడియా సమావేశం నిర్వహిస్తుండగా.. ఓ దుండగుడు కత్తితో దాడికి యత్నించాడు. దీంతో అక్కడంతా ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిందితుడిని పట్టుకున్న ఎంపీ అనుచరులు పోలీసులకు అప్పగించారు. ఇటీవల పార్లమెంట్ ప్రాంగణంలో రామమందిరం విరాళాల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు స్కిట్ ప్రదర్శించారు. దాని తర్వాత ఈ దాడి జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎంపీ పప్పు యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి అకస్మాత్తుగా ఆయనపై దాడికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన ఎంపీ అనుచరులు వెంటనే నిందితుడిని పట్టుకుని చితకబాదారు. ఈ సందర్భంగా దుండగుడి వద్ద కత్తి ఉన్నట్లు వారు ఆరోపించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు.. కత్తిని స్వాధీనం చేసుకున్నారు. దాడికి యత్నించిన వ్యక్తిని సుమిత్(34)గా గుర్తించారు. అతడు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని గజియాబాద్‌లో పనిచేస్తున్నాడని, స్వస్థలం బులంద్‌షహర్‌గా తెలిపారు. నిందితుడితో పాటు కారులో బయట వేచి ఉన్న హ్యాపీ అనే మరో వ్యక్తినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటన అనంతరం ఎంపీ పప్పు యాదవ్ స్పందించారు. శనివారం రాత్రే ఢిల్లీ నివాసానికి తాను చేరుకున్నానని, మరుసటి రోజే హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. తాను చాలాకాలంగా భద్రత కల్పించాలని కోరుతున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు స్పందించలేదని విమర్శించారు. 'నన్ను చంపే ప్రయత్నం జరిగింది. కొందరు కాల్చి చంపండని, మరికొందరు చంపేయండని అరుస్తున్నారు. అక్కడ ఉన్నవారు అడ్డుకోకపోతే నా పరిస్థితి దారుణంగా ఉండేది. నేను ఎలాంటి తప్పు చేయలేదు. రాముల వారి 200 కిలోల వెండి ఎక్కడికి వెళ్లింది? బంగారం ఏమైంది? అని మాత్రమే ప్రశ్నించాను' అని పప్పు యాదవ్ పేర్కొన్నారు.

# మార్చిలో ఎమ్మెల్సీ సంగ్రామం

**రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు**

**సెప్టెంబరు చివరి వారంలో ఓటరు నమోదు నోటిఫికేషన్!**

**2 స్థానాలనూ దక్కించుకునేలా హస్తం పార్టీ కసరత్తు**

**హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్‌పై బీజేపీ గురి**

**ఈసారి పోటీకి బీఆర్ఎస్ సిటింగ్ ఎమ్మెల్సీ అనాసక్తి**

**'వరంగల్-నల్లగొండ-ఖమ్మం'లో బరిలోకి కొత్త వ్యక్తి?**




**హైదరాబాద్, ఆగస్టు 2 మీడియా టుడే**
రాష్ట్రంలో మరోసారి ఎన్నికల భేరి మోగనుంది. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరగనున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండడంతో ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నాయి. అభ్యర్థుల ఎంపికకు కసరత్తు కూడా మొదలుపెట్టాయి. రాష్ట్రంలో ఉన్న మొత్తం పట్టభద్రుల్లో.. మూడింట రెండొంతులకు పైగా ఈ రెండు శాసనమండలి నియోజకవర్గాల్లోనే ఉన్నారు. దీంతో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రధాన పార్టీలు సీరియస్‌గా తీసుకున్నాయి. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు సాధించి గెలిస్తే.. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు అదే పెద్ద సానుకూల అంశంగా మారుతుందని భావిస్తున్నాయి. మొత్తమ్మీద ఆరు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 14 లక్షల మంది పట్టభద్రులు తీర్పు ఇచ్చే ఈ ఎన్నికలు.. ప్రధాన పార్టీల మధ్య మినీ మహాసంగ్రామమే కానుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ ఎన్నికల తీర్పు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై కచ్చితంగా ప్రభావం చూపుతుందనీ చెబుతున్నాయి. కాగా, హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణీదేవి, వరంగల్-ఖమ్మం-నల్లగొండ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 27తో ముగియనుంది. దీంతో మార్చి 29 కల్లా ఈ స్థానాల్లో కొత్త ఎమ్మెల్సీలు ఎన్నిక కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభించేందుకు సెప్టెంబరు 20 నుంచి 30 తేదీల మధ్య ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉందంటున్నారు. అక్టోబరు నుంచి డిసెంబరు 31 వరకు ఓటరు నమోదు ప్రక్రియను కొనసాగించి.. జనవరిలో అభ్యంతరాలు, సవరణ ప్రక్రియ చేపట్టవచ్చని పేర్కొంటున్నారు. అనంతరం ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి మొదటి వారంలో నోటిఫికేషన్ జారీ చేయవచ్చని చెబుతున్నారు. అయితే ఎన్నికలు మార్చిలో జరిగినా.. ఓటరు నమోదు ప్రక్రియ అక్టోబరు నుంచే మొదలు కానుండటంతో క్షేత్రస్థాయిలో ప్రధాన పార్టీలు, అభ్యర్థులు ఇప్పటినుంచే సంసిద్ధమయ్యే ప్రయత్నాల్లో ఉన్నాయి.

**అభ్యర్థిత్వం కోసం అధికార పార్టీలో పోటా పోటీ!**
ప్రతిపక్షాలతో పోలిస్తే.. అధికార కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థిత్వం కోసం తీవ్ర పోటీ నెలకొని ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉండటం ఆ పార్టీకి ప్రధాన సానుకూల అంశంగా మారింది. అలాగే రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, మరో 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ల విడుదల ప్రక్రియ కొనసాగుతుండటంతో పట్టభద్రుల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత నెలకొని ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ప్రతినెలా ఒకటో తారీకున వేతనాలు పడుతుండటంతో ఉద్యోగ వర్గాలు కూడా సర్కారు పట్ల సానుకూలంగానే ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, పట్టభద్రులు ఈ రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులకే మద్దతుగా నిలుస్తారని ఆ పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇన్ని సానుకూలతల కారణంగానే రెండు స్థానాలకూ అభ్యర్థిత్వం కోసం పోటీ తీవ్రంగా ఉందని అంటున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి అభ్యర్థిత్వం కోసం ప్రధానంగా టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి, తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, పార్టీ నేత గౌరీ సతీశ్ తదితరులు పోటీ పడుతున్నారు. ఇక వరంగల్-ఖమ్మం-నల్లగొండ స్థానం నుంచి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, విజయా డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఇందిర, ఓయూ జేఏసీ నేత లోకేశ్ యాదవ్ తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

# మెట్రోపై మెలిక!

**రూ.13,600 కోట్లు మీరే సేకరించుకోండి.. రాష్ట్రానికి సూచించిన కేంద్ర ప్రభుత్వం**

**అడుగు ముందుకు వేయని 'ఎస్‌బీఐ క్యాప్స్'.. రాష్ట్ర ప్రతినిధిగా జయేశ్ రంజన్**

**తమ ప్రతినిధిని ప్రకటించని కేంద్రం.. నెలన్నర అవుతున్నా పురోగతి శూన్యం!**

**హైదరాబాద్, ఆగస్టు 2: మీడియా టుడే**
మెట్రో రైలు మొదటి దశ స్వాధీనం, రెండో దశ విస్తరణ అంశంలో కేంద్రం కొత్త మెలిక పెట్టింది. హైదరాబాద్ మెట్రో రైలుపై నెలన్నర క్రితం సీఎం రేవంత్, కేంద్ర మంత్రుల మధ్య జరిగిన ఒప్పందం కార్యరూపం దాల్చకపోగా.. మొదటి దశ స్వాధీనానికి అవసరమైన నిధుల రుణ సేకరణ బాధ్యతను మళ్లీ రాష్ట్రంపైనే పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు మొదటి దశ స్వాధీనం, రెండో దశ విస్తరణకు కావాల్సిన నిధుల అంచనా, రుణ సేకరణ కోసం 'ఎస్‌బీఐ క్యాప్స్'ను కేంద్రం కన్సల్టెంట్‌గా నియమించింది. కానీ, ఈ అంశంపై ఎస్‌బీఐ క్యాప్స్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఇక మెట్రో విషయంలో కేంద్రంతో జరిపిన చర్చల మేరకు మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా నియమించింది. కేంద్రం మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధిని ప్రకటించలేదు. ఎస్‌బీఐ క్యాప్స్ ప్రతినిధి ఎవరన్నదీ తేలలేదు. హైదరాబాద్‌లో మెట్రో రైలు మార్గాన్ని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫేజ్-1 ద్వారా తమకు ఆశించిన ఫలితాలు రాలేదని, నష్టాలు ఉన్నాయని ఎల్అండ్‌టీ సంస్థ ప్రభుత్వానికి తెలిపింది. రెండో దశను విస్తరించాలంటే సాంకేతికంగా ఫేజ్-1ను కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలి. అందుకు రూ.13,600 కోట్లు కావాల్సి వచ్చింది. జపాన్‌కు చెందిన ఐఆర్ఎఫ్‌సీ నుంచి తక్కువ వడ్డీకే రుణం తీసుకునేందుకు అన్ని ప్రక్రియలు పూర్తి చేసింది. ఈ క్రమంలోనే హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశకు రుణం మంజూరు, రెండో దశ విస్తరణపై జూన్‌లో సీఎం రేవంత్ కేంద్ర మంత్రులతో చర్చించారు. ఒక్కో దశకు వేర్వేరుగా కాకుండా, రెండు దశలకు కలిపే రుణం తీసుకోవాలని కేంద్రం సూచించింది. దీంతో అప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఐఆర్ఎ?ఫసీ నుంచి మంజూరైన రూ.13,600 కోట్ల రుణం నిలిచిపోయింది.



దాని స్థానంలో రెండు దశలకు కలిపి ఎంత ఖర్చవుతుంది? ఎక్కడి నుంచి రుణం తేవాలి? తదితర విషయాలపై నివేదిక ఇవ్వడంతో పాటు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు 'ఎస్‌బీఐ క్యాప్స్'ను కన్సల్టెంట్‌గా నియమించారు. రెండు దశలకు అవసరమైన రుణం ఇచ్చే ఆర్థిక సంస్థలను ఎంపిక చేయడం, రుణం మంజూరుకు మార్గం సుగమం చేయడం ఎస్‌బీఐ క్యాప్స్ బాధ్యతే. ఈ అంశంపై ఎస్‌బీఐ క్యాప్స్ రెండు నెలల్లోపే నివేదికను అందించాలని సూచించారు. కానీ, నెలన్నర గడిచినా ఒక్క అడుగూ ముందుకు పడకపోవడం గమనార్హం. జూన్‌లో జరిగిన చర్చల మేరకు హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్రం ఆశించిన స్థాయిలో సహకరించడం లేదు. తాజాగా మొదటి దశ స్వాధీనానికి అవసరమైన నిధులను రాష్ట్రమే సమీకరించుకోవాలన్నట్లు సంకేతాలిచ్చింది. దీంతో రూ.13,600 కోట్ల రుణ సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిసింది. గతంలో ఐఆర్ఎ?ఫసీ 4 శాతం వడ్డీకే రుణం ఇస్తామంది. తాజాగా అదే వడ్డీతో రుణం ఇచ్చే సంస్థల వైపు ప్రభుత్వం చూస్తోంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐతో పాటు మరికొన్ని బ్యాంకులను కూడా సంప్రదించనున్నట్లు తెలిసింది. ఐఆర్ఎ?ఫసీ రుణానికి కేంద్రం ఎన్‌వోసీ మంజూరు చేసి ఉంటే.. మేలోనే మెట్రో మొదటి దశను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉండేది. కానీ, చివరి దశలో నిధుల మంజూరు నిలిచిపోవడంతో మెట్రో స్వాధీనం ఆలస్యమవుతూ వచ్చింది.

## 'నషా ముక్త్ యువ' కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 2: మీడియా టుడే**
యువతకు డ్రగ్స్ పీడ వదిలించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నషా ముక్త యువ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతలో స్ఫూర్తి నింపేందుకు ఒక సమగ్ర ప్రచారకార్యక్రమంగా 'నషా ముక్త యువ'ను ప్రారంభించామని ప్రధాని తెలిపారు. తాముంటున్న ప్రాంతాల్లో సానుకూల మార్పులకు కారకులుగా యువత నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామని ప్రధాని చెప్పారు. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకు దేశ యువత ఆరోగ్యంగా ఉండటం అవసరమని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమం వ్యక్తులకే కాకుండా కుటుంబాలు, దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించామని అన్నారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది దేశవ్యాప్తంగా అమలయ్యే స్థాయికి విస్తరించిందని చెప్పారు. ఈ క్యాంపెయిన్‌లో 125 ఆధ్యాత్మిక సంస్థలు కూడా చేరాయని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం దిశగా కృషి చేస్తున్నాయని అన్నారు. 'కొన్ని పనులను పూర్తి చేసేందుకు ఒక వ్యక్తి సామర్థ్యం సరిపోదు. ఇలాంటి విషయాల్లో ఒంటరిపోరాటంతో అలసట, నిస్పృహ ఆవరిస్తాయి. కానీ అనేక మంది కలికట్టుగా రంగంలోకి దిగితే ఆ ఐక్యత నుంచి స్ఫూర్తి పొంది లక్ష్యాన్ని సాధించవచ్చు' అని ప్రధాని అన్నారు. ఇప్పటికే లక్షలాది మంది యువత ఇక డ్రగ్స్ జోలికి వెళ్లబోమని ప్రతినబూనారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్‌తో కలిగే ముప్పుపై ప్రచార కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం నిర్వహించనున్నారు. దీంతో, పాటు యువతలో ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ పెంపొందించేందుకు రకరకాల క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చలతో పాటు సామాజిక స్థాయిలో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## కర్ణాటక శివమొగ్గ జిల్లాలో విషాదం..

**కర్ణాటక, ఆగస్టు 2 : మీడియా టుడే**
భారీ వర్షాలకు శివమొగ్గ జిల్లా ఇందిరానగర్‌లో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు ఇవాళ (ఆదివారం) ఓ కుటుంబం బలైంది. ఈరోజు తెల్లవారుజామున కురిసిన వర్షానికి కొండచరియలు విరిగిపడటంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బాధితుల్లో మూడేళ్ల చిన్నారి ఉండటం స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది. కొప్పల్ జిల్లా గంగావతి తాలుకా కొక్కరెగర గ్రామానికి చెందిన మల్లికార్జున్ (35) తన భార్య నాగవేణి (28), కుమారుడు సంతోశ్(3)తో కలిసి ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే, వారంతా నిద్రిస్తుండగా భారీ వర్షాలకు ఈరోజు తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి. సరిగ్గా వారు నివాసం ఉంటున్న రేకుల షెడ్డుపై పడటంతో నిద్రలోనే వారంతా కన్నుమూశారు. మరోవైపు, పక్కనున్న షెడ్డుపైనా మట్టి, రాళ్లు వచ్చి పడటంతో అందులో ఉన్న మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల విభాగం, అగ్నిమాపక బృంద సభ్యులు రంగంలోకి దిగారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన బాధితుడిని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అనంతరం శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు.

## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 2: మీడియా టుడే**



ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ విధానమా?.. కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, ఆగస్టు 2 : మీడియా టుడే**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామెంట్స్‌పై ఈ లేఖ రాసినట్లు చెప్పుకొచ్చారు. ఒకవైపు భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే.. అలాంటి వారిని 'క్రిమినల్ వేస్ట్' అని రేవంత్‌రెడ్డి అనడం తగదని అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని అందిస్తున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. సీఎం చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని చెప్పుకొచ్చారు రాహుల్ గాంధీ ఈ అంశంలో మౌనంగా ఉండటమంటే రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను సమర్థించినట్లేనని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డితో వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. యువత రేపటి భారతదేశ నిర్మాతలు అనే విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని అన్నారు. యువతతో పెట్టుకుంటే ఏమైందో రాహుల్ గాంధీ నానమ్మకి, ఇందిరమ్మ ఎమర్జెన్సీ సమయంలో, యుపీఏ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుసునని ప్రస్తావించారు. యువత తలుచుకుంటే ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ యువత ఓట్లు అడిగి వారిని మభ్యపెట్టిన రాహుల్ గాంధీకి తన నైతిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ లేఖ రాస్తున్నానని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతికత, యువతకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలపైన మాట్లాడే అర్హత కోల్పోయారని విమర్శించారు. యువత గురించి రాహుల్ గాంధీ చెప్పే ఊకదంపుడు ప్రసంగాలకు భిన్నంగా రేవంత్‌రెడ్డి విద్యార్థులను, ఇంజినీర్లను, టీచర్లను క్రిమినల్ వేస్ట్ అంటున్నారని ప్రస్తావించారు. దేశ ప్రగతికి పాటుపడుతున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ పార్టీ విధానమా? అని ప్రశ్నించారు. తెలంగాణ యువత కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తున్న అడ్డమైన వ్యాఖ్యలను గమనిస్తోందని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులనే కాకుండా ఇంజినీరింగ్ టీచర్లను తప్పుగా మాట్లాడారని ధ్వజమెత్తారు. యువతపైన, విద్యార్థులపైన అడ్డగోలుగా నోరు పారేసుకోవడం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని ఆగ్రహించారు. తెలంగాణ యువత ఆత్మగౌరవంపైన, ఆత్మవిశ్వాసంపైన రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు10న జరిగే "జైల్ భరో"ను జయప్రదం చేయండి

**-సిర్పంగి స్వామి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 2** :నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10 వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో "జైల్ భరో" కార్యక్రమ విజయవంతం కోసం ముద్రించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలుచేస్తుం దన్నారు నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు,8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవాపొందాలు చేసుకుని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నా యన్నారు ,భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరలు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు10వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,సిఐటియు హమాలి నాయకులు వడ్లకొండ శంకరయ్య, నాయకులు ఈర్ల రమేష్,రాములు,యాదగిరి, మారబోయిన సతీష్,ప్రశాంత్, వడ్డేమాన్ వెంకటయ్య,లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని బానిసత్వం నుంచి కాపాడిన 'ఆపరేషన్ ముస్కాన్

**సంగారెడ్డి జిల్లాలో నెల రోజుల్లోనే 173 మంది బాల కార్మికులకు విముక్తి**

**బాలలను పనిలో పెట్టుకున్న 136 మంది యజమానులపై క్రిమినల్ కేసులు**

**పునరావాసంతో పాటు విద్యాభ్యాసానికి ప్రత్యేక చర్యలు.. బాలల హక్కుల పరిరక్షణలో జిల్లా యంత్రాంగం సమిష్టి కృషి**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,ఆగస్టు 2.** చదువుకోవాల్సిన వయసులో కుటుంబ పరిస్థితులు, పేదరికం, అవగాహన లోపం కారణంగా పనుల బాట పడుతున్న చిన్నారులను రక్షించి తిరిగి విద్యాబాట పట్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆపరేషన్ ముస్కాన్--శ×× సంగారెడ్డి జిల్లాలో విశేష ఫలితాలను సాధించింది. జూలై నెల పొడవునా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 173 మంది బాల కార్మికులను గుర్తించి రక్షించగా, వారిని పనిలో పెట్టుకున్న 136 మంది యజమానులపై కేసులు నమోదు చేశారు. బాలల జీవితాలను చీకటి నుంచి వెలుగులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ తెలిపారు.జూలై 1 నుంచి 31 వరకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్మిక శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ తదితర విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 168 మంది బాలురు, ఐదుగురు బాలికలు బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గుర్తించి రక్షించారు. అనంతరం చట్టప్రకారం వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచి, పునరావాసం కల్పించే ప్రక్రియ ప్రారంబి.ం చారు.

**జిల్లా అంతటా విస్తృత తనిఖీలు చేపట్టారు అధికారులు,**

ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా పట్టణాలు, మండల కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఒకేసారి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. హోటళు ,, టీ స్టాళ్లు, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, వెల్డింగ్ షెడ్లు, గ్యారేజీలు, బేకరీలు, పరిశ్రమలు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, గోదాములు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు, ఇతర వాణిజ్య సంస్థల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. చిన్నారులను పనిలో పెట్టుకున్న యజమానులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.రక్షించిన ప్రతి బాలుడి కుటుంబ పరిస్థితులను అధికారులు పరిశీలిస్తున్నారు. చదువు మధ్యలో మానేసిన వారికి మళ్లీ పాఠశాలల్లో ప్రవేశం కల్పించడం, అవసరమైతే వసతి గృహాలు, సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించడం, కౌన్సెలింగ్ నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నారు. చిన్నారులు మళ్లీ బాల కార్మికులుగా మారకుండా నిరంతర పర్యవేక్షణ కూడా కొనసాగించనున్నారు.

**యజమానులకు కఠిన హెచ్చరికలు జరిచేసారు పోలీస్లు**

18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి స్పష్టం చేశారు. వెట్టిచాకిరి చేయించడం, భిక్షాటనకు ఉపయోగించడం, హోటళ్లు, పరిశ్రమలు, మెకానిక్ షాపులు, కిరాణా దుకాణాలు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు, వ్యవసాయ క్షేత్రాలు లేదా ఇతర పనుల్లో చిన్నారులను పనిచేయించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన శిక్షలు అమలు చేస్తామని పేర్కొన్నారు. పిల్లల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా అని అదనపు ఎస్పీ అన్నారు. ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి తప్ప పనిలో ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందన్నారు. బాల కార్మిక వ్యవస్థ పూర్తిగా అంతరించిపోయే వరకు ఈ చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

**అన్ని శాఖల సమిష్టి కృషితోనే**

ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో జిల్లా పోలీసు శాఖతో పాటు కార్మిక శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జిల్లా



బాలల పరిరక్షణ విభాగం, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే పెద్ద సంఖ్యలో బాల కార్మికులను రక్షించగలిగామని చెప్పారు.

**తనిఖీలలో ప్రజల సహకారమే కీలకం**

జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినా, చిన్నారులపై వేధింపులు, దోపిడీ, బలవంతపు శ్రమ లేదా భిక్షాటన జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్లైన్ 1098 లేదా డయల్--100కు సమాచారం అందించాలని అదనపు ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చిన్నారులను రక్షించే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో నెల రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నారు ఇప్పటికి 173 మంది బాల కార్మికులకు విముక్తినీ కల్పించారు,136 మంది యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రక్షించిన బాలలకు పునరావాసం, విద్యాభ్యాసం అందించనున్నరు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అన్ని శాఖల సమిష్టి కృషికీ,బాలల హక్కుల పరిరక్షణకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పోలీసుల పిలుపునిచ్చారు.

## తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్

# రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ కే కిరణ్ కుమార్ ఎన్నిక



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం, తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ లో నిర్వహించారు, ఎన్నికలలో అధ్యక్షులు డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున డా. కే కిరణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర కార్యవర్గం లో ఖమ్మం జిల్లా నుండి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి కి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి కి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి విజయ్ కుమార్ కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి అవకాశం నుంచి కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు సభ్యుల యొక్క సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కార్యవర్గంతో సమన్వయపరచుకుంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. డాక్టర్ కిరణ్ కుమార్ కి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్ల, జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు, డా పి రవికుమార్, శ్యామలాదేవి, డా కుక్కల కార్తీక్, డా వి బ్రహ్మం, డా. బూరుగు శ్రీనివాస్, డా డి సుజాత, పల్ల శ్రీనివాస్, డా రవీందర్ రెడ్డి, డా ఎస్ శ్యాంప్రసాద్, డా. ఎస్ బాబు, డా.పూర్ణచంద్రరావు, సిహెచ్ మల్లేష్, రామ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రమేష్, డా. బి వెంకన్న, కొండలరావు, అనురాధ, విద్యా ప్రవీణ, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# అంబరాన్నంటిన ఆషాడం బోనాలు

**-పూజల్లో పాల్గొన్న దీపక్ చౌదరి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగరం 3 టౌన్ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢం బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడినవి. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నందు దాదాపు 3 టౌన్ ప్రాంత ప్రజలంతా అక్కడకు చేరుకుని, శివ సత్తుల కోలాటం, డప్పుల చప్పుళ్లు,డీజే సౌండ్ లతో ఉర్రూతలూగించారు. హైదరాబాద్ కి ధీటుగా ఖమ్మం లో ఉత్సవాలు జరుగుచున్నాయి. మహిళలు నెత్తిన బోనాలు, కోళ్లు మేకల మొక్కలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. అర్చకులు దీపక్ గారికి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ఇక్కడకు రావడం పెద్దమ్మ తల్లి దీవెనలు అందుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన నిర్వాహకులకు అభినందనలు అని, తమ కుటుంబాలు చల్లగా ఉండాలని బోనాలతో అమ్మవారి నీ మొక్కలు తీర్చుకుంటున్న ఆడబిడ్డలంఘరికీ మంచి జరగాలని ఆ అమ్మ వారిని వేడుకున్నారు. వేలాదిగా పిల్లా పాపలతో వచ్చిన భక్తులను చూస్తుంటే మనం ఖమ్మం లో ఉన్నామా, హైదరాబాద్ లో ఉన్నామా అని అనిపిస్తుందని అక్కడకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,డీసీసీ అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్ రావు, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్,మాజీ కార్పొరేటర్ లు రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, డోన్ వాన్ రవి,



డివిజన్ కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి శివ, నల్లపు శ్రీనివాస్ రావు, సాదే శంకర్, దేవత్ శంకర్ నాయక్, ధనాల రమణ, పత్తికొండ శ్రీనివాసరావు, సాదే చరణ్,వాదంశెట్టి భరత్ , తుపాకుల మధు, పిడుగు మల్లికార్జున్,అరుణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ బోధకురాలిగా పనిచేస్తున్న రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తనపై కులవివక్షతో వ్యవహరించారని ఆరోపణ

జగదేవ్ పూర్ మండలం చాట్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ బోధకురాలిగా పనిచేస్తున్న రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తనపై కులవివక్షతో వ్యవహరించారని ఆరోపిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదులో ఏముందంటే..**

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, తాను ప్రీ-ప్రైమరీ బోధకురాలిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రధానోపాధ్యాయుడు తనను కులం పేరుతో సంబోధిస్తూ అవమానకరంగా మాట్లాడారని, బోధనా బాధ్యతలకు బదులుగా ఆయా విధులు చేయాలని సూచించారని ఆరోపించారు. ఈ ఘటనతో తాను తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి**

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని రజిత డీఈవోను కోరారు. సంబంధిత అధికారుల సమక్షంలో పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

**ఆరోపణలను ఖండించిన ప్రధానోపాధ్యాయుడు**

ఈ ఆరోపణలపై స్పందించిన ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, తాను ఎలాంటి కులవివక్ష వ్యాఖ్యలు చేయలేదని, రజిత చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు.

**విచారణతో తేలనున్న వాస్తవాలు**

కాగా, ఈ ఫిర్యాదుపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది. విచారణ అనంతరం వాస్తవాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరి వల్లే గ్రూప్స్ అభ్యర్థి వేణు ఆత్మహత్యాయత్నంఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆగ్రహం

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్, ముఖ్య నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ముదిగొండ మండలం, కొత్త లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు అనే యువకుడు గత ఐదు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ప్రభుత్వం ఒకే ఒక్క గ్రూప్ నోటిఫికేషన్ ఇచ్చి, ఇప్పటి వరకు వేరే ఏ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఖమ్మంలోని ప్రశాంతి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వేణును నేడు మాజీ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్, మాజీ పార్లిమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మరియు తదితర ముఖ్య నాయకులు పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్ మోసాలకు వేణు ఆవేదన నిదర్శనం**

"ఎన్నో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందనడానికి వేణు ఆత్మహత్యా ప్రయత్నమే ఉదాహరణ. ఆత్మహత్యాయత్నానికి ముందు వేణు ఒక లేఖ రాసి, తన బాధ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు చేరేలా సోషల్ మీడియాలో షేర్ చేయాలని నిరుద్యోగులను కోరడం కలచివేసింది. వేణు పరిస్థితి చూస్తుంటే కళ్లెంబడి నీళ్లు వస్తున్నాయి."

**ఓటు వేసి గెలిపిస్తే ద్రోహం చేశారు:**

"వేణు తల్లి మానసిక వికలాంగురాలు, తండ్రి కల్లు గీత కార్మికుడు. ఎం.ఎస్సీ చదివిన వేణు ఉద్యోగం రాక, 'ఒక్క నోటిఫికేషన్ వచ్చింది, ఇక నాకు జీవితంలో ఉద్యోగం రాదు, కాంగ్రెస్ చెప్పింది మోసమని అర్థమైంది' అని రోదించాడు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నుండి వచ్చి తన ఓటుతో పాటు కుటుంబ సభ్యుల ఓట్లు కూడా భట్టి విక్రమార్క గారికి, కాంగ్రెస్ పార్టీకి వేశానని, కానీ తన ఓటుకు విలువ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, భట్టి విక్రమార్క మోసం చేశారని వేణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు."

**ఇంటి స్థలం కూడా లేని నిరుపేద కుటుంబం:**

"వేణు కుటుంబానికి ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటున్నారు. ఈ జిల్లాకు చెందిన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నిస్తున్నాను---మీ ప్రభుత్వంలో పేదవారికి ఇల్లు ఇచ్చే క్రైటీరియా ఏమిటి? ఒక బీసీ కుటుంబంలో తల్లి మానసిక వికలాంగురాలై, ఇల్లు లేక అవస్థలు పడుతుంటే మీకు కనిపించడం లేదా?"

**నిరుద్యోగులు అధైర్యపడొద్దు:**

"రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం---మీరు ఎవరూ అధైర్యపడొద్దు, తొందరపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదనేది వాస్తవం. ఒక రెండేళ్లు ఓపిక పట్టండి, మళ్లీ కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. నిరుద్యోగ యువత అందరినీ 100% ఆదుకుంటాం."

**పోలీసుల నిర్బంధంపై మండిపాటు:**

"హాస్పిటల్ వద్ద రాత్రి నుంచి రాక్షస పాలన సాగుతోంది. పోలీసులు పెట్టి కుటుంబ సభ్యులను కూడా వేణు దగ్గర ఉండనివ్వడం లేదు. పరామర్శించడానికి వచ్చిన మాజీ మంత్రి, మాజీ లోక్సభ పక్ష నేత, మాజీ జెడ్పీ చైర్మన్ మరియు నన్ను డోర్లు పెట్టి ఆపే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులను, పికెట్లను పెట్టి ఆపినా ప్రజల్లో వచ్చే ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వం చవిచూడక తప్పదు."చివరగా, ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సోదరుడు వేణుకు తక్షణమే ప్రభుత్వం స్పందించి, మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించి ప్రాణాలను కాపాడాలి, వేణు నిరుపేద కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తూ, సోదరుడు వేణు కుటుంబానికి మరియు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తాతా మధుసూదన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల (ఆర్ జేసీ ) కృష్ణ, సీనియర్ నాయకులు ఉ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర మరియు మండల పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, వాచేపల్లి లక్ష్మా రెడ్డి, అజ్మీరా వీరు నాయక్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్, అయ్యప్పరెడ్డి జ్యోతి రెడ్డి, నాయకులు సామినేని హరిప్రసాద్, బిరెడ్డి నాగచంద్రారెడ్డి, బంక మల్లయ్య, మహమ్మద్ రఫీ, మోరంపూడి ప్రసాద్, గొద్దేటి మాధవరావు, గడ్డం వెంకట్, పగడాల రవికుమార్, ఆరెంపుల వీరభద్రం, యడవల్లి బిక్షం, మాటేటి కిరణ్ కుమార్, నాగార్జున, శంకర్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.


## (ASFH) ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి



**మీడియా టుడే ఆగస్టు 2**
**కుత్బుల్లాపూర్ ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో అమ్మ సేవా ఫౌండేషన్ ఫర్ హ్యుమానిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేసి, అనంతరం ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడంతో పాటు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు వై. చరిత్ కుమార్, కే. విగ్నేష్, విశాలి బెలే, సుజన్, డి. అజయ్ యాదవ్, భార్గవ్, నవ్య, సాయి స్నేహిత్, రాహుల్ దాస్, అభినవ్ సాయి, రోహిత్, విజయ్, కృష్ణవేణి, మహేందర్, కీర్తి, వరుణ్, అభిషేక్, రేణుక, పావని, నల్ల నాగుల కృష్ణ, జ్ఞానేశ్వర్, కనకయ్య, డి. శ్రీనివాస్, వేణు, కుంట అర్జున్ ముదిరాజ్, అరుణ్ డాక్టర్, తులసి, సాయి రెడ్డి, మహేష్, శ్రావణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలోని పలు అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్), ఆగస్టు 2 న్యూస్ :**

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖు=) పలు అమ్మవార్ల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్‌పేట్ బీరప్ప ఆలయం, మహేశ్వరం కోటమైసమ్మ ఆలయం, మాంకల్ శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయం, తుక్కుగూడ మైసమ్మ అమ్మవారి ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రజల సుఖశాంతులు, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయాలకు చేరుకున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొని భక్తులతో ఆత్మీయంగా మమేకమైన ఆయనకు స్థానికులు శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం సర్దార్‌నగర్లో నిర్వహించే బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బయలుదేరారు.

## యోగా క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు




**మీడియా టుడే ఆగస్టు 2 ( నల్లగొండ జిల్లా బ్యూరో )**

యోగా క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, "స్నేహాన్ని మించినది ఏదీ లేదు. స్నేహమే మనిషికి గొప్ప బలం. అది పరస్పర విశ్వాసాన్ని పెంపొందించి జీవితాన్ని ఆనందమయం చేస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ, ఆప్యాయత, స్నేహభావంతో మెలగాలని ఆకాంక్షించారు. యోగా, ధ్యానం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మంచి స్నేహబంధాలు మరింత బలపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా క్లబ్ సభ్యులు పైడిమర్రి సురేష్, కోలా సైదులు, కంచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, నాగభీషణం, గుడిపాటి కోటయ్య, కంచరకుంట్ల దయాకర్ రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## మహంకాళి బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), ఆగస్టు 2:**

ఆషాఢ మాసం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం, తుక్కుగూడ, సర్దార్‌నగర్, మంకాల, అమీర్‌పేట్ గ్రామాల్లోని మహంకాళి అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటల సమృద్ధితో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ ని సన్మానించిన మేరు సంఘం నాయకులు



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 02**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల శాఖ గ్రంథాలయ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన ఆదిమూలం సోమేశ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానం చేసిన వలిగొండ మండలం మేరు సంఘం నాయకులు. అనంతరం మేరు సంఘం నాయకులు మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మా మేరు కమ్యూనిటీ ని గుర్తించి మా కమ్యూనిటీ నుండి ఆదిమూలం సోమేశ్ కు శాఖా గ్రంథాలయ అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు అవేజ్ చిస్తి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు దోమకొండ సత్యనారాయణ, కీర్తి రమేష్ (రెగ్యులర్ టైలర్), ఆదిమూలం రమేష్, కీర్తి సత్యనారాయణ, వెంపటి మత్స్యగిరి, కీర్తి శ్రీమాన్, వెంపటి సోమేశ్, కీర్తి సోమేశ్ (సోమేశ్ టైలర్), లక్ష్మీనారాయణ, వెంపటి అశోక్, వెంపటి నరేష్, రామగిరి దుర్గాప్రసాద్, గంగాపురం బాలరాజు, కీర్తి వెంకటేశం తదితర మేరు సంఘం నాయకులు పాల్గొని శాఖ గ్రంథాలయ అధ్యక్షులు గా నియమితులైన ఆదిమూలం సోమేశ్ ను ఘనంగా సన్మానించారు.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనకు మాదకద్రవ్యాల నిర్మూలన అత్యవసరం

### ప్రధాని మోదీ -'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్' కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ),**
**ఆగస్టు 2 న్యూస్ :**

దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడం ప్రతి పౌరుడి బాధ్యత అని, వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రధానమంత్రి చ్ఘితీవఅంతీఖ వీశీంఱ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్' అభియాన్ కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ డివిజన్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ వర్చువల్ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, యువజన సంఘాలు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు మరియు 125కు పైగా ఆధ్యాత్మిక సంస్థలు భాగస్వాములు కావడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఈ అభియాన్‌లో భాగంగా వచ్చే 100 వారాల పాటు ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా పోటీలు, వాక్‌థాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, నుక్కడ్ నాటకాలు, చర్చా వేదికలు, చిత్రలేఖన పోటీలు, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు తెలిపారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడంతో పాటు సమాజంలో సానుకూల మార్పుకు రాయబారులుగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనలో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి





ఒక్కరి బాధ్యత అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత, శ్రీకాంత్ గౌడ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల సమావేశం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 2:**

పాలకుర్తి సోమనాథుడు, పోతనామాత్యుడు, కాలోజీ చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్ లాంటివారు జన్మించిన పోరుగడ్డ అయినటువంటి ఓరుగల్లు జిల్లాలో ప్రప్రదమ సమావేశం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటంటే వారి వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడమే అని వేదిక సుస్పష్టం చేసింది. తెలంగాణ బ్రాహ్మణ అస్తిత్వం పోరాటం కోసమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదికగా ఉస్మానియా యూనివర్సిటీలో చుక్కా రామయ్య చేతుల మీదుగా ఆశీర్వాదం తీసుకొని ఏర్పడింది. ఉద్యమ కార్యాచరణలో భాగంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమ కారుల వేదిక తెలంగాణ బ్రాహ్మణ ఏకతా కోసం తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదికగా పరిణామం చెందబోతుంది అని వేదిక ప్రముఖులు తెలియజేశారు. భవిష్యత్తులో 1000 మంది రాష్ట్ర నాయకులతో ఈ దేశ చరిత్రలోనే న భూతో న భవిష్యత్తు అన్న రీతిలో ఒక మెగా జంబో కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ బ్రాహ్మణ సౌభాగ్యంతో పాటు తెలంగాణ బహుజన సంక్షేమ కోసం తెలంగాణ బ్రాహ్మణులు అంతా కలిసి పనిచేయాలని దామాషా పద్ధతిలో తమకు దక్కాల్సిన వాటా కోసం పోరాడుతూనే సబ్బండ వర్గాలతో కలిపి తెలంగాణ ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయడానికి ముందుకు సాగుతామని సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణలో నామినేట్ పదవుల్లో గాని మిగతా భవిష్యత్తులో జరిగే ఎన్నికల విషయంలో కానీ కేవలం తెలంగాణ భూమి పుత్రులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అలాగే నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ప్రచారం చేసిన అసలు శిష్యులు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే స్థానాలు ఇవ్వాలని పార్టీలో ఫిరాయించినటువంటి దొంగలకు, సీమాంధ్ర పెత్తందారులకు, వలస వాదులకు పెద్దపీట వేయడం తగదని ప్రభుత్వాన్ని కోరింది. తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక తెలంగాణ అస్తిత్వాన్ని గౌరవించే వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడ సరైన ప్రతి బ్రాహ్మణులను కడుపులో పెట్టుకుంటుందని కాదని తెలంగాణ వాదాన్ని నీరసపరిచే చర్యలు చేసే వారి పట్ల కన్నెర్ర చేసి వారితో కధనానికి సిద్ధం పడుతుందని మన తెలంగాణ మన బ్రాహ్మణ్యం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామని వక్తలు ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు విషయంలో ప్రభుత్వం నియమించిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పట్ల వేదిక పూర్తి వ్యతిరేకతను ప్రకటించింది. తెలంగాణ భూమి పుత్రుడు ఎందరో ఉండగా అందులో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి అధికారంలోకి రావడానికి తమ వంతుగా అనేక సేవలు చేసినటువంటి అసలు శిష్యులు కాంగ్రెస్ కార్యకర్తలను తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి సీమాంధ్ర నుంచి వచ్చిన వాళ్లకు పదవులు ఇవ్వడం తెలంగాణ అస్తిత్వాన్ని అగౌరపరిచినట్లే అని కాబట్టి ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆ స్థానాలలో తెలంగాణ భూమి పుత్రుల తోటే పోరాట యోధులతోటే భర్తీ చేయాలని ప్రభుత్వానికి హితవు పలికింది. ముఖ్యంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రోత్సాహంతో విదేశాల్లో వెళ్లిన విద్యార్థులు వారికి సబ్సిడీ లోన్స్ రాక విదేశాల్లో అనేక కష్టాలు కష్టాలు కష్టాలు పడుతున్నారు కాబట్టి సత్వరం ప్రభుత్వం వారిని నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రపంచంలో ఉన్న బ్రాహ్మణులకు తెలంగాణ బ్రాహ్మణులకు చాలా తేడా ఉంది అని ఇక్కడ బ్రాహ్మణులు బహుజనహితం కోరడంలో ముందు ఉంటారని సబండ వర్గాలతో మమేకమవుతారు అని ఎప్పుడు స్నేహభావమే కోరుకుంటారు కానీ అగ్రకుల ఆధిపత్యం చూపించారని ఈమధ్య బాస్ అనే పేరుతో కొందరు ఆర్గనైజేషన్లు పెట్టి తెలంగాణ బ్రాహ్మణులు ఆధిపత్యంతో పని చేస్తారో అని అపప్రదను సమాజంలో పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అని దీని పట్ల తెలంగాణ బ్రాహ్మణులందరూ కూడా జాగ్రత్తగా వ్యవహరించి మన తెలంగాణ బ్రాహ్మణ మూలాలు ఉన్నటువంటి సంఘాలతో కలిసి నడవాలని యావత్తు తెలంగాణ బ్రాహ్మణ సమాజానికి ఈ వేదిక ద్వారా వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ,డాక్టర్ వింజమూరు సుధాకర్,పోచంపల్లి రమణారావు,అవునూరిరమణారావు,చకిరంనరసింహారావు, వోలేటి లక్ష్మణాచార్యులు, రామకృష్ణా చార్యులు ,ఓలేటి వెంకటాచార్యులు ,పోలంపల్లి రమణ శర్మ ,పద్మావతి శ్రీలతవక్తలుగా పాల్గొన్నారు సుమారు వందమంది పైగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్‌లో జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం - ఏఐవైఎఫ్



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 02**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వలిగొండ మండల సమితి సమావేశం మేడి దేవేందర్ అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏ ఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు) లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు. ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6 నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యాపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీం, వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మండల సహాయ కార్యదర్శి గుండెగోని నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కనక బోయిన నందు, కార్యవర్గ సభ్యులు సంఘీ కృష్ణ, కన్నెబోయిన శివ సాయి, ఫణీంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రిక్కా బజార్ సెంటర్లో అమరజీవి వంజాకువెంకటేశ్వర్లు

## స్మారక గ్రంథాలయం ప్రారంభం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగరం 25వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్ వద్ద అమరజీవి వంజాకు వెంకటేశ్వర్లు స్మారక గ్రంథాలయం మరియు వంజాకు లా ఫర్మ్ ను రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి చంద్రకుమార్ ప్రారంభించారు. వారు ప్రసంగిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు కొరకు న్యాయవాదులు పోరాడాలని కోరారు. పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై న్యాయపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు విఠల్ ప్రసంగిస్తూ వంజాకు వారి కుటుంబం ఈ ప్రాంతంలో 3తరాల వారు నిస్వార్ధంగా పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని కొనియాడారు. లా ఫర్మ్ నిర్వహిస్తున్న వంజాకు లక్ష్మీనారాయణ రావు, సతీష్ కుమార్అడ్వకేట్స్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సి.పి.ఎం 25వ డివిజన్ రిక్కా బజార్ కార్యదర్శులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరి, చల్ల భాగ్యశ్రీ తదితరులు హాజరైనారు కార్యక్రమాన్ని సి.పి.ఎం 25వ డివిజన్ రిక్కా బజార్ కార్యదర్శులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరి, చల్ల భాగ్యశ్రీ తదితరులు హాజరైనారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా సర్ కార్యక్రమం

## ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి - శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే ఆగస్ట్ 2 :** పటాన్‌చెరు, ఆగస్టు 2: ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా సర్ కార్యక్రమం చేపట్టుతుందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని జేపీ కాలనీలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (అసెంబ్లీ ప్రవాస్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు- చేర్పులపై ప్రత్యేకంగా చర్చించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి ఓటు అత్యంత బలమైన ఆయుధమని, దేశ భవిష్యత్తును మరియు సముచిత నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటు కీలకపాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీయువకులు ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో విధిగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా సవరణలు, తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దుకోవడానికి ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు జేపీ కాలనీలోని ప్రసిద్ధ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆంజనేయ స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ



బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పారోకాన్ ఆర్కిటెక్ట్స్‌లో ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్టు 2 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కు చెందిన ముగ్గురు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, స్పారోకాన్ ఆర్కిటెక్ట్స్ లో తమ వేసవి ఇంటర్న్ షిప్ ను విజయవంతంగా పూర్తిచేసినట్టు ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. పరిశ్రమతో అనుసంధానించిన అభ్యాసం, అనుభవపూర్వక విద్య పట్ల విశ్వవిద్యాలయ నిబద్ధతలో ఇది మరో ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణించారు. స్పారోకాన్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ ఆర్.జబ్బర్ షేక్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు- మోసిన్, శ్రియా, మరియా తమ ఇంటర్న్ షిప్ ను పూర్తిచేశారని, తద్వారా వారు ఒక చైతన్యవంతమైన పారిశ్రామిక వాతావరణంలో వృత్తిపరమైన ఆర్కిటెక్చరల్ పద్ధతులు, డిజైన్ విధానాలు, ప్రాజెక్టు అమలుపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందినట్టు పేర్కొన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ), విశ్వవిద్యాలయ ఇండస్ట్రీ సెల్ (యూఐసీ)ల సమన్వయంతో ఈ ఇంటర్న్ షిప్ అవకాశం లభించిందన్నారు. జీసీజీసీ సమన్వయకర్త ఆర్. స్నిగ్ధ రాయ్ ఈ ముగ్గురినీ సిఫారసు చేయగా, యూఐసీ సభ్యుడు ఆర్. అభిషేక్ కుమార్ సింగ్ ఈ ప్రక్రియను సమన్వయం చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు వారి విద్యా ప్రస్థానం ప్రారంభ దశలోనే అర్థవంతమైన పరిశ్రమ అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బందన్ కుమార్ మిశ్రా ఈ కార్యక్రమానికి మద్దతిచ్చి, ప్రోత్సహించినట్టు వివరించారు. ఇంటర్న్ షిప్ సమయంలో, విద్యార్థులు వృత్తిపరమైన పని విధానాలు, సమకాలీన ఆర్కిటెక్చరల్ డిజైన్ పద్ధతులు, ప్రాజెక్టు సమన్వయం, కార్యాలయ సహకారంపై ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందినట్టు తెలియజేశారు. ఈ అనుభవం వారి సాంకేతిక, వృత్తిపరమైన సామర్థ్యాలను మెరుగుపరుస్తూ, తరగతి గది అభ్యాసానికి, వాస్తవ ప్రపంచ ఆర్కిటెక్చరల్ ఆచరణకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి వారికి వీలు కల్పించిందన్నారు. విద్యార్థుల పనితీరును ప్రశంసిస్తూ, ఆర్కిటెక్ట్ జబ్బర్ షేక్, ఆర్కిటెక్చరల్ సాఫ్ట్ వేర్ లో విద్యార్థులకున్న పటిష్టమైన పునాదిని, సమర్థవంతమైన భావ ప్రకటనా నైపుణ్యాలను, నేర్చుకోవాలనే ఆసక్తిని, వృత్తిపరమైన వాతావరణంలో కలిసికట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని అభినందించినట్టు తెలిపారు. విద్యార్థులు ప్రశంసనీయమైన వృత్తి నైపుణ్యాలను, సానుకూలతను ప్రదర్శించినట్టు ఆయన ప్రశంసించారన్నారు. ఈ ముగ్గురి అంకితభావం, సామర్థ్యాలకు ముగ్ధుడైన జబ్బర్ షేక్, ముఖ్యంగా విద్యార్థుల ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్లు, భవిష్యత్ పరిశ్రమ భాగస్వామ్య కార్యక్రమాలలో, విశ్వవిద్యాలయ ఇండస్ట్రీ సెల్ ద్వారా గీతంతో పరిశ్రమ-విద్యా సంస్థల సహకారాన్ని బలోపేతం చేయడానికి ఆసక్తిని వ్యక్తపరిచనట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైద్యుడి వేషంలో బోగస్ డాక్టర్

## నకిలీ డాక్టర్ బండారం బట్టబయలు - కుత్బుల్లాపూర్ లో ఏడాదిగా అక్రమ క్లినిక్ నిర్వహణ

## ప్రత్యేక నిఘా దాడిలో పట్టుబడ్డ బోగస్ వైద్యుడు - పోలీసుల వలలో నకిలీ వైద్యుడు

**కుత్బుల్లాపూర్, మీడియా టుడే ప్రతినిధి ఆగస్టు 2** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో బోగస్ వైద్యుడి గుట్టును కుత్బుల్లాపూర్ పోలీసులు రట్టు చేశారు. వైద్య విద్యార్హతలు, వైద్య మండలి నమోదు, చట్టబద్ధమైన అనుమతులు ఏవీ లేకుండానే తాను వైద్యుడినని నమ్మిస్తూ ఏడాదికాలంగా అక్రమంగా క్లినిక్ నిర్వహించి అమాయక ప్రజల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్న నకిలీ వైద్యుడిని సూరారం పోలీసులు, కుత్బుల్లాపూర్ ప్రత్యేక నిఘా బృందం సంయుక్తంగా దాడి చేసి అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు సూరారం పరిధిలోని వెంకటరామ్ నగర్‌లో బచ్పన్ పాఠశాల సమీపంలో నిర్వహిస్తున్న రక్షిత క్లినిక్పై సూరారం పోలీసులు, కుత్బుల్లాపూర్ ప్రత్యేక నిఘా బృందం ఆకస్మిక దాడి నిర్వహించారు. క్లినిక్ నిర్వాహకుడు సనాది కర్ణాకర్ (35), తండ్రి రాజయ్య, సిద్దిపేట జిల్లా వాసిగా గుర్తించారు. పోలీసుల విచారణలో సనాది కర్ణాకర్‌కు ఎలాంటి వైద్య డిగ్రీ, వైద్య మండలి నమోదు, వైద్య వృత్తి నిర్వహణకు అవసరమైన అనుమతులు లేకపోయినా, తాను అర్హత కలిగిన వైద్యుడినంటూ ప్రజలను నమ్మించి గత ఏడాది కాలంగా అక్రమంగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు బయటపడింది. రోగులను పరీక్షించి మందులు ఇవ్వడం, చికిత్స పేరుతో సలహా రుసుము, మందుల ఖర్చు వసూలు చేస్తూ అమాయక ప్రజల ఆరోగ్యంతో పాటు వారి ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టినట్లు పోలీసులు గుర్తించారు. దాడిలో క్లినిక్‌లో చికిత్సకు సంబంధించిన పలు సామగ్రి, మందులు, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు సనాది కర్ణాకర్‌ను అదుపులోకి తీసుకుని సూరారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతనిపై సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. వైద్య సేవలు పొందే ముందు సంబంధిత వైద్యుడికి చెల్లుబాటు అయ్యే వైద్య అర్హతలు, వైద్య మండలి నమోదు, చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో






తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని కోరారు. తమ ప్రాంతాల్లో నకిలీ వైద్యులు లేదా అక్రమంగా క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు..

# బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 2:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని నెమరుగోముల, జమిలాపేట, రాయరావుపేట గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజల మధ్య ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, గ్రామాలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నెమరుగోముల, జమిలాపేట, రాయరావుపేట గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేని స్థానిక ప్రజలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆప్యాయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి గడ్డం బాల్‌రెడ్డి నెమరుగోముల, జమిలాపేట సర్పంచులు ఎర్రబోతు స్వర్ణలత--కృష్ణ బండారి మహేందర్, రాయరావుపేట సర్పంచ్ బొర్ర రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు రంగోళ్ళ శ్రీనివాస్, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ తండా2 ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న

## మేడ్చల్.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 2** లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ తండా2 లోని శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బోనాలు ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబిస్తూ, ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భానూరు ధన మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 2 :** పటాన్ చెరు మండలం భానురు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ధనమైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని..ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోడల్ గ్రేవ్ యార్డ్ గా కళావతి నగర్ వైకుంఠ ధామాన్ని తీర్చిదిద్దుతాం

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**మీడియా టుడే ప్రతినిధి కుత్బుల్లాపూర్ ఆగస్టు 2**

129 - సూరారం డివిజన్ కళావతి నగర్ లోని వైకుంఠధామం సుందరీకరణ పనుల్లో భాగంగా వైకుంఠధామంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితంలోని చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని మౌలిక వసతులతో కూడిన మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా కళావతి నగర్ వైకుంఠధామాన్ని అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. వైకుంఠధామాల సుందరీకరణలో భాగంగా ఈ వైకుంఠధామంలో చెట్లను నాటడంతో పాటు సీసీ రోడ్డు నిర్మాణము, అధునాతన దహన వాటికల నిర్మాణముతో పాటు రానున్న రోజుల్లో మరిన్ని సదుపాయాలను కల్పించి వైకుంఠధామాన్ని మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కళావతి నగర్ వైకుంఠధామం అభివృద్ధి కమిటీ సభ్యులు ముద్దాపురం మధన్ గౌడ్, రజితా రత్నం, సీనియర్ నాయకులు సిద్దిక్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మంఖాల్ డివిజన్‌లో ఘనంగా శ్రీ మహంకాళి బోనాల జాతరఅమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 02 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గం: మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి మంఖాల్ డివిజన్‌లో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఉత్సవాల్లో పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయానికి చేరుకున్న పారిజాత నర్సింహారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో పండుగలను జరుపుకోవడం మన సంస్కృతికి గొప్ప గుర్తింపని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం

## - బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి బైండ్ల సత్యనారాయణ

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 2**
పాపన్నపేట, ఆగస్టు 2: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ రెండోసారి నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం మరోసారి తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సంక్షేమం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన, రైతుల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధికి అంకితభా వంతో పనిచేస్తూ, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని చెప్పారు. ఈ సందర్భంగా తనకు రెండోసారి బాధ్యతలు అప్పగించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మి నర్సయ్య, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్‌తో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి బైండ్ల సత్యనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# చెట్లను నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్**

**సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి వీజీ హోమ్స్ లో "బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ విజీ హోమ్స్ సంయుక్త**

**ఆధ్వర్యంలో నిర్వహించిన.ప్లాంటేషన్" కార్యక్రమానికి**

**ముఖ్యఅతిథిగా హాజరై -చెట్లను నాటిన - బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**మీడియా టుడే ప్రతినిధి కుత్బుల్లాపూర్ ఆగస్టు 2**
ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవ మానుగడ సాధ్యం, చెట్లను నాటడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులై నేడు ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వీజీ హోమ్స్ వాసులకు నా అభినందనలు. పర్యావరణహితం, పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పచ్చదనం – పరిరక్షణలో భాగంగా ప్రత్యేక నిధులతో హరిత హారం కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించి పర్యావరణ పరిరక్షణలో అత్యధిక చెట్లను నాటి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తెలంగాణ రాష్ట్రం ఎన్నో అవార్డులను సాధించిందన్నారు. అనంతరం కాలనీలోని చిన్నారులు ఫ్రెండ్ షిప్ డే ను పురస్కరించుకొని ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే ఫ్రెండ్ షిప్ డే బ్యాండ్ ను చేతికి కట్టగా, ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, భూ లక్ష్మణ్, వాసుదేవ రెడ్డి, కిట్టు, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు, వీజీ హోమ్స్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జగదేవ్‌పూర్‌కే యంగ్ ఇండియా పాఠశాల మంజూరు చేయాలి

## పీర్లపల్లి 41.28 ఎకరాల ప్రభుత్వ భూమినే ఎంపిక చేయాలని సర్పంచ్‌ల ఫోరం డిమాండ్



**జగదేవ్‌పూర్, ఆగస్టు 2 (మీడియా టుడే):**
గజ్వేల్ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను జగదేవ్‌పూర్ మండలంలోనే ఏర్పాటు చేయాలని మండల సర్పంచ్‌ల ఫోరం డిమాండ్ చేసింది. ఆదివారం జరిగిన సమావేశంలో ఫోరం మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జగదేవ్‌పూర్ గ్రామ శివారులోని పీర్లపల్లి గ్రామానికి చెందిన 41.28 ఎకరాల భూమి ప్రస్తుతం విద్యాశాఖ ఆధీనంలోనే ఉందని, పాఠశాల నిర్మాణానికి ఇదే అత్యంత అనుకూలమైన ప్రదేశమని తెలిపారు.

**విద్యాశాఖ ఆధీనంలోనే భూమి**
ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం దాత ఎండపల్లి యాదగిరిరెడ్డి విరాళంగా ఇచ్చిన 41.28 ఎకరాల భూమి ప్రస్తుతం విద్యాశాఖ ఆధీనంలోనే ఉందన్నారు. ఈ భూమిలోనే యంగ్ ఇండియా పాఠశాల ఏర్పాటు చేస్తే ప్రభుత్వ భూమి పరిరక్షించబడటంతో పాటు విద్యాసంస్థ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు.


**మూడు జిల్లాల విద్యార్థులకు ప్రయోజనం**
జగదేవ్‌పూర్ ప్రాంతం మూడు జిల్లాల సరిహద్దులో ఉండటంతో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన రెసిడెన్షియల్ విద్య అందుబాటులోకి వస్తుందని, పేద విద్యార్థులు, యువతకు ఉన్నత విద్యావకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

**ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం**
యంగ్ ఇండియా పాఠశాల సాధన సమితికి సర్పంచ్‌ల ఫోరం పూర్తి మద్దతు ప్రకటించింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జగదేవ్‌పూర్‌కే యంగ్ ఇండియా పాఠశాల మంజూరు చేసేలా కృషి చేయాలనిపిలుపునిచ్చారు. అవసరమైతే వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు కవిత లోలాకర్ రెడ్డి, ఓం ప్రకాష్, చెక్కల పరమేష్, పోసాన్‌పల్లి రాజు, చెరుకు రజిత అశోక్, కర్రె పద్మారావు, నర్రా కనకయ్య, రాచమళ్ల ఎల్లేష్, తుమ్మల జ్యోతి మహేష్, నర్సక్క దీన రాజలింగం, బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలేరు పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశంపై అఖిలపక్షాలు కలిసి ధర్నా నిర్వహించడం ప్రజాస్వామ్యంలో వారి హక్కేనని అన్నారు. అయితే ప్రజలను తప్పుదోవ పట్టించేలా సత్యానికి దూరంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఆలేరు రెవెన్యూ డివిజన్ గురించి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఆ సమయంలో అసెంబ్లీలో ఈ అంశాన్ని ఎన్నిసార్లు ప్రస్తావించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనిని ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టేందుకు ఉపయోగించుకోవడం బాధాకరమని అన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై తాను అసెంబ్లీలో రెండుసార్లు ప్రస్తావించానని తెలిపారు. తిరుమలాపూర్ బహిరంగ సభలో కూడా ఈ డిమాండ్‌ను ప్రజల ముందుంచానని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడించారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధించడమే తన లక్ష్యమని, ఈ అంశాన్ని నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నానని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 25 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినప్పటికీ ఆలేరును ఎందుకు విస్మరించిందని ప్రశ్నించారు. ఇప్పుడు అదే పార్టీ నాయకులు జెండాలు పట్టుకుని నిరసనలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆలేరు అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. మల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ నిర్మిస్తామని ప్రకటించినా అమలు చేయలేకపోయారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం 20 ఎకరాల్లో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసిందని తెలిపారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 500 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించామని చెప్పారు. పట్టణంలో సుమారు 200 ఇళ్లను మంజూరు చేశామని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆలేరు మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. గత పదేళ్లలో తీసుకొచ్చిన నిధులతో పోలిస్తే కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే భారీ స్థాయిలో అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రూ.44 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అండర్‌పాస్ నిర్మాణం ప్రారంభమై త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో ఆధునిక మున్సిపల్ కార్యాలయ భవనాల నిర్మాణం



చేపడుతున్నామని చెప్పారు. బహదూర్‌పేట చెరువును సుమారు రూ.2.5 కోట్లతో అభివృద్ధి చేశామని, గత ప్రభుత్వం పదేళ్లలో తీసుకొచ్చిన నిధులకు సమానంగా తాము రెండున్నర సంవత్సరాల్లోనే సుమారు రూ.70 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే నెలలో మరో రూ.10 కోట్ల నిధులు తీసుకురానున్నట్లు వెల్లడించారు. కొలనుపాక––కొల్లూరుపల్లి వంతెన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతిపక్షాలకు తన విజ్ఞప్తి ఒక్కటేనని, ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం సహకరించాలని, అనవసర రాజకీయాలు కాకుండా అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. "ఆలేరు అభివృద్ధే మా ధ్యేయం... రెవెన్యూ డివిజన్ సాధనే మా లక్ష్యం."

# ప్రజల ప్రయాణానికి భరోసా కల్పించండి


## - సదర్శాపురం రహదారిని వెంటనే బాగు చేయండి

**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ఆదివారం రోజు బీజేపీ మోత్కూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్–930పీ నుండి సదర్శాపురం గ్రామానికి వెళ్లే రహదారిని మండల నాయకులు పరిశీలించారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన ఈ రహదారిని వెంటనే మరమ్మతు చేసి, శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన బీటీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుడే మధుసూదన్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీముడి తిరుమలరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, బూత్ అధ్యక్షులు చిలుకా నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# కులవివక్ష ఆరోపణలు.. చాట్లపల్లి పాఠశాల ఘటనపై డీఈవోకు ఫిర్యాదు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 2 (మీడియా టుడే):**



జగదేవ్‌పూర్ మండలం చాట్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ–ప్రైమరీ బోధకురాలిగా పనిచేస్తున్న రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తనపై కులవివక్షతో వ్యవహరించారని ఆరోపిస్తూ శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదులో ఏముందంటే..**
ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, తాను ప్రీ–ప్రైమరీ బోధకురాలిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రధానోపాధ్యాయుడు తనను కులం పేరుతో సంబోధిస్తూ అవమానకరంగా మాట్లాడారని, బోధనా బాధ్యతలు బదులుగా ఆయా విధులు చేయాలని సూచించారని ఆరోపించారు. ఈ ఘటనతో తాను తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి**
ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని రజిత డీఈవోను కోరారు. సంబంధిత అధికారుల సమక్షంలో పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

**ఆరోపణలను ఖండించిన ప్రధానోపాధ్యాయుడు**
ఈ ఆరోపణలపై స్పందించిన ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, తాను ఎలాంటి కులవివక్ష వ్యాఖ్యలు చేయలేదని, రజిత చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు.

**విచారణతో తేలనున్న వాస్తవాలు**
కాగా, ఈ ఫిర్యాదుపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది. విచారణ అనంతరం వాస్తవాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# గురు శిష్యుల ఆత్మీయ స్నేహ సమ్మేళనం ఘనంగా నిర్వహణ



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 2**
పిట్లం ప్రతిభ విద్యానికేతన్ ఉ ప్రతిభ హైస్కూల్ 1999––2000 రాజ బ్యాచ్ ఆధ్వర్యంలో ఆదివారం "గురు శిష్యుల ఆత్మీయ స్నేహ సమ్మేళనం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. గురువులు విద్యార్థులకు జీవితంలో క్రమశిక్షణ, విలువలు, సేవాభావం గురించి సందేశం అందించారు. 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం ఆప్యాయంగా కలుసుకున్నారు. స్నేహం, అనుబంధం, గురు––శిష్యుల బంధానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగి, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయమైన అనుభూతిని మిగిల్చింది.

# మంత్రి చొరవతో తుక్కాపురం స్టేజ్ నుంచి రహీంఖాన్‌పేట్ వరకు పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు పూర్తి

**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం), మండలం ఆదివారం ఇటీవల ఆత్మకూరు(ఎం)––మోత్కూరు మండల పర్యటనకు వచ్చిన రోడ్లు ఉ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆత్మకూరు––మోత్కూరు రహదారి పనులను పరిశీలించారు. ఈ రహదారి పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి, సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్‌ను వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైన రహదారి పనులు తుక్కాపురం స్టేజ్ నుంచి రహీంఖాన్‌పేట్ వరకు పూర్తయ్యాయి.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి

## వార్డు మెంబెర్ బూడిద శేఖర్ గౌడ్

**మీడియా టుడే,ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఏడవ వార్డులో వార్డు మెంబర్ బూడిద శేఖర్ గౌడ్ వార్డులోని వీధులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసుల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా డ్రైనేజ్ పనులను త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలలో మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను వేయవద్దని, నీటిని పొదుపుగా వాడుకోవాలని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహంతో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద్, కోల ప్రభాకర్,కొల స్వరూప, కొల యాదలక్ష్మి, యాస పద్మ, ఎద్దు సరోజ,పాశం పావని,మండడి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన ప్రవాస యోజన కార్యక్రమం

**మీడియా టుడే, ఆగస్టు02/ ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన ఆత్మకూరు(ఎం), పల్లెర్ల,కూరెళ్ళ గ్రామాలలో ఆదివారం రోజు ప్రవాస యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ గ్రామాలలో ఎస్ఐఆర్ సందర్భంగా బిఎల్ఏ సమీక్ష సమావేశం మరియు భూతుల పునఃపరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి కడెమ్ మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బిలి ఇంద్రారెడ్డి,నాగం సత్తిరెడ్డి,గుర్రం చైతన్య,భూత్ అధ్యక్షులు లోడి బిక్షం,లోడి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పాదురు వెంకటేశం, బిజెపి నాయకులు ఎరుకల వాసుదేవ్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, గోరుపెల్లి మల్లారెడ్డి, శ్రీహరి,లోడి మణికంఠ,అంబోజు కృష్ణ, లోడి చంద్రశేఖర్,కోరె లక్ష్మణ్, పరకాల రాంబాబు,సూర్య, నవీన్,మల్లయ్య,బోయిన మచ్చగిరి,నాగరాజు ,కప్ప బాలరాజు, కే సంతోష్, మాటబోయిన కృష్ణ,బోయిన శీను,తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం మానవాళికి పచ్చని తోరణం



**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆదివారం రోజు హరితహారం మానవాళికి పచ్చని తోరణానికి నాంది అని తెలియజేస్తూ జనని స్వచ్ఛంద సేవా సంస్థ(జీూా) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. జనని స్వచ్ఛంద సేవా సంస్థ(జీూా)ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని హై స్కూల్ గ్రౌండ్ నందు నేడు మొక్కలు నాటుదాం- భవిష్యత్ తరాలకు హరిత బాట వేద్దాము అనే గొప్ప సంకల్పంతో జెఎస్ఎస్ (జీూా) సభ్యులు కంకణ బద్ధులై ముందడుగు వేస్తూ హరితహారం మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ చైర్మన్ మరియు ఫౌండర్ మైదం భాస్కర్ మాట్లాడుతూ సంస్థ సభ్యులతో కలిసి ఈ హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం ఎంతో తృప్తికరంగా ఉందని, హరితవన స్వచ్ఛంద సేవ సంస్థ దిశగా జెఎస్ఎస్ సంస్థను ముందుకు నడిపించి హరితహారం కార్యక్రమం విజయవంతం చేయడానికి ఎల్లవేళల మా సంస్థ ముందంజలో ఉంటుందని కొనియడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు- పేరుపు ఆనంద్; కన్వీనర్- కమలాకర్ కుంతావత్;జెఎస్ఎస్ సంస్థ కోశాధికారి ఆలేటి శ్రీకాంత్; జెఎస్ఎస్ మహిళా కన్వీనర్ మైదం భాను;చింతకింది వెంకటేష్;మైదం రాజేష్;పడాల రాజు;దీపక్ చారి;గుజ్జ ఉదయ్; పేరపు యశ్వంత్;
తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేరా యువ భారత్



**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ద్వారక నగర్ కాలనీలో భజరంగ్ యూత్ అసోసియేషన్ వారు మేరా యువ భారత్ నల్గొండ వారు నిర్వహించే యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొని యువతకు ప్రభుత్వం తరఫున వచ్చే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. యువతను సన్మార్గంలో నడుపుతూ సమాజ అభివృద్ధికి యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్, భజరంగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సాయికుమార్, ఉపాధ్యక్షుడు ఎస్.వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎస్.సందీప్, ఎం.ప్రదీప్,శివకుమార్,కిరణ్, రాజు,వివేక్,భాను,సతీష్,నవీన్ వంశీ, నాగరాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు 02/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ఆదివారం రోజు మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. పెద్ద పర్వతపూర్ గ్రామంలో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకొని ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొమ్మలరామారం గ్రామ ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య మనుమడి బారసాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాలకు చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్న వున్నం బ్రహ్మయ్య

**నేలకొండపల్లి ఆగస్టు 2 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందినజోగుపర్తి వీరయ్య. ఇటీవలేఅనారోగ్యంతో మరణించినారు ఆదివారం వీరయ్య దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పాల్గొని వీరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మురకొండ అచ్చేశ్వరరావు. బి ఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల నాయకుడు పాపినేని వెంకటనారాయణ. నేలకొండపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్ జోగుపర్తి వెంకయ్య. నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ నున్న అనిల్. కుటుంబ సభ్యులు జోగుపర్తి వెంకన్న. జోగుపర్తి మురళి. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తిరుపతిగా ప్రతిష్ట గావించిన యాదగిరిగుట్టలో మాదిగ సామాజిక వర్గానికి 5ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలి

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందచేత



**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ తిరుపతిగా ప్రతిష్ట గావించిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మినరసిం హస్వామి దేవాలయం సమీపంలో మాదిగ సామాజిక వర్గానికి సత్రాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరుతూ ఆదివారం రోజు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి ఎస్సీ డిపార్ట్మెంట్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో మాదిగ అడ్వకేట్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరికుక్క కుమారస్వామి మాదిగ మరియు అడ్వకేట్ యుగంధర్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రాజపేట మండలం నుంచి ముక్క శ్రీహరి మాదిగ యాదగిరిగుట్ట మండలం నుంచి ముక్క ప్రభాకర్ మాదిగ తదితరులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రభుత్వం భూమి కేటాయించే ప్రక్రియను నేను దగ్గర ఉండి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భూమి కేటాయింపు ప్రక్రియను విజయవంతం అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని, ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని,జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిలను,సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు జిల్లా ఎమ్మెల్యేలలతో కలిసి భూమి కేటాయింపు ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ ముందుకు సాగాలని అన్నారు .యాదగిరిగుట్ట మాదిగ సామాజిక వర్గాల సత్రాల సాధన కమిటీ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి అదిలాలాబాద్ ఆఘస్ట్02**
ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్, ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మంత్రికి ప్రాజెక్ట్ అధికారి వివరాలను వెల్లడించారు. గిరిజన ఏజెన్సీ పరిధిలోని మారుమూల గ్రామాలు, తండాలు, గూడేలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గిరిజనుల సామాజిక, ఆర్థిక పురోగతికి చేపడుతున్న చర్యలను వివరించారు.?మౌలిక వసతులు సంక్షేమం ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, సురక్షిత తాగునీటి సదుపాయం మెరుగుపరచడం.?విద్య ఽ వైద్యం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంచడం మరియు ఏజెన్సీ వైద్యశాలల్లో మెరుగైనవైద్య సేవలు అందించడం. ?ఉపాధి నైపుణ్యాభివృద్ధి: గిరిజన యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడం స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం.? సుపరిపాలన : ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో అర్హులైన ప్రతి గిరిజనుడికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం. జరుగుతుందని తెలిపారు.?మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల సంక్షేమానికి, సమగ్రాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాలు మరింత బలోపేతం కావాలి. అన్నారు ప్రభుత్వ ఫలాలు క్షేత్రస్థాయిలోని చివరి గిరిజనుడికి కూడా సకాలంలో చేరేలా ఐటీడీఏ అధికారులు నిరంతరం శ్రమించి, పారదర్శకమైన పాలన అందించాలని



తెలిపారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల సర్వాంగీణ వికాసానికి క్షేత్రస్థాయిలో పూర్తి సహకారంతో, వేగవంతంగా పనిచేస్తామని మంత్రికి వివరించారు.

# ఆగస్టు 6న నిర్వహిస్తున్న సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాసాల వెంకటేష్ ప్రధమ వర్ధంతి బహిరంగ సభను జయప్రదం చేయండి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
సీపీఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి, బస్వాపురం గ్రామ్ మాజీ సర్పంచ్ ప్రజా పోరాటాల సారథి అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వ తేదీ బస్వాపురం గ్రామంలో నిర్వహిస్తున్న స్థూపావిష్కరణ, భారీ బహిరంగ సభలో గ్రామ ప్రజలు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు .ఆదివారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ స్తూప నిర్మాణాన్ని సీపీఎం గ్రామ నాయకత్వం, కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలన చేసిన అనంతరం నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రాసాల వెంకటేష్ ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యునిగా చేరి విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొని గ్రామంలో సీపీఎం పార్టీని నిర్మాణం చేయడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వంలో గ్రామంలో, మండలంలో భూమి లేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని, ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్వహించిన పోరాటాల్లో ముందుండి పని చేశారని తెలిపారు. బస్వాపురం ప్రాజెక్టు ప్రతిపాదన వచ్చిన నాటి నుండి ప్రాజెక్టు ప్రజలకు అవసరమనే ఉద్దేశంతో నిర్మాణం జరగాలని సూచనతో పాటు ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు, నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి రైతులకు, నిర్వాసితులకు అండగా నిలిచారని అన్నారు. ప్రజలందరి మద్దతుతో గ్రామ సర్పంచిగా తన భార్యను గెలిపించి గ్రామంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, వీధిలైట్లు, మురికి కాలువలతో పాటు ప్రతి సమస్యపై ప్రజలను సమీకరించి గ్రామాన్ని అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధిని నిర్వహించి ఉత్తమ గ్రామ పంచాయతీగా మండలంలో బస్వాపురం గ్రామాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. కామ్రేడ్ రాసాల వెంకటేష్ అనారోగ్యంతో గత సంవత్సరం ఆగస్టు 6వ తేదీన అమరుడయ్యాడని తెలిపారు. వారు నమ్మిన సిద్ధాంతాన్ని, దోపిడి రహిత సమాజాన్ని, ఎర్రజెండా రాజ్యాన్ని నిర్మించడానికి గ్రామంలో సీపీఎం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆ వెలుగులో అమరజీవి కామ్రేడ్ వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న స్థూప ఆవిష్కరణకు, బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ , కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య , రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ లు పాల్గొంటున్నారని, అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులచే నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీధి నాటకోత్సవాలు పల్లె సుద్దులు కూడా ప్రదర్శిస్తున్నారని ఈ బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , మండల కమిటీ సభ్యులు మద్యపురం బాలనర్సింహ, మండల పరిషత్ మాజీ కో- ఆప్షన్ సభ్యులు యండి. బాబు, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, సహాయ కార్యదర్శి రాసాల దేవేందర్, కుటుంబ సభ్యులు రాసాల శ్రీశైలం , రాసాల శ్రీకాంత్, సీపీఎం మాజీ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య , ఉడుత వెంకటేష్ , రాసారు శేఖర్,రాసాల బాలమల్లయ్య , బొజ్జ చిన్న వెంకటేష్, సాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు నగరం లో ఊర పండుగ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేకించిన పోలీస్ కమీషనర్



**నిజామాబాదు ఆగస్టు 2 (మీడియా టుడే ప్రతినిధి):**
ఆదివారం నాడు నిజామాబాద్ నగరంలో ఘనంగా నిర్వహిస్తున్న ఊర పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా , శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పండుగ జరుగుతున్న ప్రధాన ప్రాంతాలు , ఊరేగింపు మార్గాలు , రద్దీ కూడళ్లు , ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలు , పార్కింగ్ స్థలాలను సందర్శించి పోలీసు అధికారులు , సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని , ప్రతి సున్నిత ప్రాంతంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పండుగకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశమున్నందున మహిళలు , చిన్నారులు , వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని , అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా పోలీసు బృందాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి , అంబులెన్స్‌లు , అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పండుగ ప్రాంతమంతా సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని , అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. పికెట్‌లు , మొబైల్ పెట్రోలింగ్ బృందాలు , షీ టీమ్స్ , ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేసి భక్తులకు భద్రత కల్పించాలని సూచించారు. అలాగే ఊరేగింపు సమయంలో ప్రజలు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని , ట్రాఫిక్ మళ్లింపులకు సహకరించాలని , పిల్లలను ఒంటరిగా వదిలివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ అన్ని విధాలుగా విస్తృత బందోబస్తు చర్యలు చేపట్టిందని , ప్రజల సహకారంతో పండుగ విజయవంతంగా నిర్వహించగలమనే విశ్వాసాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు , సి.సి.ఆర్.బి , సి.సి.ఎస్ ఎ.సి.పి లు ప్రకాష్ యాదవ్ గురు నాయుడు , శ్రీశైలం , ట్రాఫిక్ సిఐ ప్రసాద్ , టౌన్ సిఐ శ్రీనివాసరాజ్ , సౌత్ రూరల్ సిఐ , సురేష్ కుమార్ ఎస్.హెచ్.ఓ రఘు పతి , ఎస్.ఐ లు , స్పెషల్ పార్టీ సిబ్బంది , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎల్విఫికి తీరిన దశాబ్దాల కరెంట్ కష్టాలు
## టౌన్ ఫీడర్‌ను ప్రారంభించిన సర్పంచ్



**తానూర్:** మండలంలోని ఎల్వి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ ప్రత్యేక ఫీడర్ లేక ఎదురవుతున్న దశాబ్దాల కరెంట్ కోతలకు ఎట్టకేలకు తెరపడింది. సర్పంచ్ ఇరవంత్ పటేల్ ప్రత్యేక చొరవ చూపి, విద్యుత్ అధికారుల సహకారంతో గ్రామానికి ప్రత్యేక టౌన్ ఫీడర్‌ను మంజూరు చేయించి ఆదివారం ప్రారంభించారు. దీంతో నిరంతర విద్యుత్ అందుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, సహకరించిన విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.


## కోలూరులో వేగంగా బియ్యం పంపిణీ




తానూర్ మండలంలోని కోలూరులో చౌకధరల దుకాణంలో ప్రభుత్వ బియ్యం పంపిణీ వేగంగా సాగుతోంది. లబ్ధిదారుల సౌలభ్యం కోసం ఒకేసారి మూడు నెలల కోటా బియ్యాన్ని అందజేస్తున్నట్లు డీలర్ శంకర్ కులకర్ణి తెలిపారు. అర్హులైన వారందరూ దుకాణానికి వచ్చి సరుకులు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాదు ఆగష్టు 2 (మీడియా టుడే ప్రతినిధి):**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు , బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి వారికి పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి , రాష్ట్ర ప్యాక్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ , రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ , రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ , మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి , మాజీ పార్టీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి ,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి , పురన్ రెడ్డి , విద్యాసాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**రూ.3.52 లక్షల నగదు స్వాధీనం.. పలువురిపై కేసులు నమోదు**

**పేకాట, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్పై శ్రీశైలం**



**నారాయణఖేడ్:** పట్టణంలోని ఏకేఎస్ లాడ్జిలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు శనివారం అర్ధరాత్రి దాడి చేసి పలువురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల 52 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు నారాయణఖేడ్ ఎస్పై శ్రీశైలం తెలిపారు. పేకాట ఆడుతున్న వారి సమాచారంతో పోలీసులు ఏకేఎస్ లాడ్జిపై ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ ఘటనలో పట్టుబడిన వారందరిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్పై వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పై శ్రీశైలం మాట్లాడుతూ, పేకాట, జూదం వంటి అలవాట్ల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవిరుద్ధంగా పేకాట, జూదం నిర్వహించే వారితో పాటు వాటిలో పాల్గొనే వారిపైనా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, ఆన్‌లైన్ జూదం, బెట్టింగ్ గేమ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం అందినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా పేకాట లేదా అక్రమ జూద కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పై శ్రీశైలం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పింగళి వెంకయ్య చిత్రం వేసిన రామకోటి రామరాజు

**పింగళి వెంకయ్యకు గజ్వేల్ లో ఘన నివాళి**

**గజ్వేల్ ఆగష్టు 02మీడియా టూ డే**




భారత జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా అవాలతో చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి, ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ జెండా రూపకర్త ప్రజల్లో దేశభక్తిని, జాతీయ భావాన్ని రగిలించి, తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటరన్నారు. జాతీయోద్యమంలో కీలక పాత్ర వహించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్యనే అన్నారు.

## బీజేపీ జిల్లా మోర్చా అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 2:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా జిల్లా పరిధిలోని అన్ని మోర్చాల అధ్యక్షులకు అధికారిక నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రతి మోర్చా అధ్యక్షుడు అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వడ్ల జనార్ధన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పట్లోల్ల మల్లిక, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాములు నాయక్, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు గ్యాన్ సింగ్, జిల్లా అధికార ప్రతినిధి జనగామ మల్లారెడ్డి, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, పోతన్ చెట్టుపల్లి బీజేపీ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, మాజీ నర్సాపూర్ రూరల్ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగివేణుగోపాల్ ఆత్మహత్యయత్నంపై రాష్ట్రఆర్థికమంత్రి భట్టి స్పందించాలి

**బి జె వై ఎంజిల్లామాజీ అధ్యక్షుడుఅనంతుఉపేందర్‌గౌడ్**


**నేలకొండపల్లి ఆగస్టు 2 మీడియా టుడే ప్రతినిధి** ఎన్నికముందురాష్ట్రశీలోకాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలవల్ల ఒకనిరుద్యోగిఆత్మహత్య చేసుకున్నాడని. ఈ ఆత్మహత్య యత్నంకురాష్ట్ర ప్రభుత్వంమేబాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్.డిమాం డ్చేశారు. మధిర నియోజకవర్గం లోనిముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేణుగోపాల్ ఆత్మహత్య చేసుకోవడంచాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఉపేందర్ కోరారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆయన కోరారు. వేణుగోపాల్ ఆత్మహత్య యత్నం పరిస్థితులపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఒకవేళ నిరుద్యోగ సమస్యలు ఉద్యోగాలపై నిరాశ లేదా ఇతర కారణాలు ఈ ఘటనకు దారితీసి ఉంటే, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని



ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి అంశాలపై ఆలస్యం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని. నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలని .యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఉపాధి అవకాశాలు పెంచే చర్యలు చేపట్టాలని కోరారు.

## భూ రీ-సర్వే గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నూతన సాఫ్ట్‌వేర్

**కోమటూరు గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ప్రారంభం- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 1:** భూ రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సంబంధిత సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు నూతన డిజిటల్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఎన్ఐసి ఆధ్వర్యంలో రూపొందిస్తున్న సాఫ్ట్‌వేర్‌పై సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీప్రసన్న, ఎన్ఐసి సైంటిస్ట్ (సీసీ) సంధ్య, ఏడీ ల్యాండ్ రికార్డ్స్ కిషన్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ పహానీలోని ఒకటి నుంచి ఎనిమిది వరకు ఉన్న అంశాలకు సంబంధించిన సమస్యలు, నిజమైన పట్టాదారు వివరాలు, భూమిపై వాస్తవ ఆధిపత్యం (పొజెషన్), భూ పహాని, కడాస్ట్రల్ (క్యాడాస్ట్రల్) రికార్డుల్లో ఉన్న వివరాల్లోని వ్యత్యాసాలను ఒకే వేదికపై పరిశీలించి పరిష్కరించేలా ఈ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. మెదక్ మండలం కోమటూరు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఆధునిక సాంకేతికతతో డిజిటల్ సర్వే చేపట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సర్వే శాఖ అధికారులు కోమటూరు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యలను పరిశీలించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం తెలంగాణ రక్షణ సేన లక్ష్యం

**ఆగస్టు 6న రాష్ట్రస్థాయి సంకల్ప సభ**

**సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రక్షణ సేన సదస్సు**

**ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహణ...**

**రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని పిలుపు**



**గజ్వేల్ ఆగష్టు 02(మీడియా టూ డే )** తెలంగాణలో సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఈ నెల 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు, గజ్వేల్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. ఆదివారం గజ్వేల్ లో సదస్సు పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఈ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం ఆశించిన స్థాయిలో సామాజిక న్యాయం జరగలేదని, సమాజంలోని ప్రతి వర్గానికి, ముఖ్యంగా వెనుక బడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంకల్ప సభతో సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వానికి ప్రజాభిప్రాయాన్ని బలంగా వినిపించనున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆకాంక్షించిన సామాజిక తెలంగాణ నిర్మాణమే సభ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన అనేక కులాల వారికి కనీసం గ్రామ సర్పంచ్ స్థాయిలో కూడా రాజకీయ అవకాశాలు లభించడం లేదని, అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించే దిశగా ఈ సభ వేదిక కానుందని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, మేధావులు, యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కుమార్,వెంకటేష్ , అశోక్, చందు,రాజేష్, కిషన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం సర్కిల్, న్యూ షాపూర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన నాలా బ్రిడ్జి.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాననసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్




**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 2** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక కాంగ్రెస్ నాయకుడు కూన రాఘవేందర్ గౌడ్ సొంత నిధులతో పాటు కాలనీ వాసుల సౌజన్యంతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన నాల బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టిన శుభ పరిణామం తెలిపారు,ఎన్నో సంవత్సరాలుగా కాలనీవాసులు నాలా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు చాలా కష్టాలు పడేవారని తెలిపారు, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని విమర్శించారు, ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజల అవసరాలను గాలికి వదిలేశారని విమర్శించారు.. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపశమనం లభించిందని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించినట్లైందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు..నాలా బ్రిడ్జ్ నిర్మాణానికి సొంత నిధులను వెచ్చించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు కూన రాఘవేందర్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో, ప్రజాసేవలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్, నారాయణ గౌడ్, మక్బుల్ కాలనీవాసులు ఫెరోజ్, అలీముద్దీన్, మహమ్మద్ మైన్, అజ్జు పటేల్, ఆరిఫ్, షకీల్, నయీమ్, ఖలీమ్, మోహన్, బాలమణి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జంబి హనుమాన్ నూతన ఈవోగా రఘునాథ్

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా ఆగస్టు 2:**



ఆర్మూర్ పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈ ఓ బాధ్యత స్వీకరణ పట్టణంలోని సుప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ జంబి హనుమాన్ దేవస్థానం నందు ఇదివరకు పనిచేసిన నాయకపు రాములు బదిలీ అయ్యారు ఆయన స్థానంలో జాన్కంపేట్ లోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కులకర్ణి రఘునాథ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈవో గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలుగా ఉన్న రేగుళ్ల సత్యనారాయణ, థోండి రమణ, నూతల నారాయణ, జింగిడి భోజన్న, చిట్యాల నవీన్ పాల్గొన్నారు. అనంతరం కొత్తగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఈవో కి థోండి రమణ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## నిర్మల్ జిల్లా: సారంగాపూర్ అడెల్లి మహాపోచమ్మ దేవస్థానం

**(మీడియా టుడే) ఆగస్టు 2-2026**



మహా పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ.. ఘనంగా బోనాల సమర్పణనిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం అడెల్లి సుప్రసిద్ధ మహా పోచమ్మ దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి అభిషేకం, విశేష అలంకరణ, మహా హారతి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆలయ పవిత్ర కోనేటిలో స్నానమాచరించి, బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తాగునీరు, క్యూలైన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆలయ ఈఓ, చైర్మన్ తెలిపారు.

## అమరజీవిఉడుంవీరయ్య ఆశయాలకోసం ఉద్యమించాలి కె.వి.రామిరెడ్డి.

**నేలకొండపల్లి ఆగస్టు 2 మీడియా టుడే ప్రతినిధి**



ఉడుమువీరయ్య7వర్ధంతిసందర్భంగా డి వై ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు. మాట్లాడుతూ ఉడుము వీరయ్య సిపిఎం పార్టీ శాఖకార్యదర్శిగా. హమాలీ యూనియన్ మండల నాయకుడిగాప్రజానాట్యమండలి కళాకారుడుగా పనిచేశాడని అన్నారు. ప్రజా ఉద్యమాలతో పాటు పౌరాణిక కళాకారుడుగా గుర్తింపు తెచ్చుకున్నారని కొని యాడారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పౌరాణిక నాటకంలో కక్కయ్య పాత్రలో జీవించే వాడని,హమాలీ కార్మికుడిగావేజ్ బోర్డు కావాలని పోరాడారని. ఆయన ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. 7వ వర్ధంతి ఈరోజు బుద్ధారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్య కృష్ణ. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు షేక్ మైమద్. ఉడుము వీరయ్య కుమారుడు శ్రీనివాస్. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 2**



శిల్పారామం మాదాపూర్ లో కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి అనూష శ్రీనివాస్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన , వినాయక కౌతం , రారవేను, హంసానందిని జతిస్వరం, కులుకాగా నడవరో, సాంబశివ, వర వీణ , తరంగం , తిల్లాన, అంశాలను మాన్య, శ్రీలాస్య, కింసిక, హసిత, జస్మితా, లలిత, ధనశ్రీ, మమతా, శ్రావ్య, హారిక, రేష్మ, హిమ భార్గవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు , సంగీత విద్వాంసులు శ్రీ డి ఎస్ వి శాస్త్రి , శ్రీమతి పి బి భారతి , శ్రీ అన్న రావు శ్రీమతి మధు శాస్త్రి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఘనంగా కట్ట మైసమ్మ తల్లి బోనాలు

**పోతరాజుల విన్యాసాలు.**

**బోనాలు ఎత్తిన మహిళలు, యువతుల సందడి**



**నారాయణఖేడ్:** మున్సిపల్ పట్టణ పరిధిలోని కట్ట మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. బోనాల ఊరేగింపులో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. పోతరాజులు చేసిన విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డీజే సంగీతానికి యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. బోనాల వేడుకల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాబు మలిశెట్టి యాదవ్ తదితరులు కట్ట మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ కురుమతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ ఏ కంప్యూటర్స్ ప్రారంభించిన ఐలాపూర్ మాణిక్ యాదవ్

**ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఆకాంక్ష**

**బీరంగూడలో నూతన కంప్యూటర్ సేల్స్ అండ్ సర్వీసెస్ కేంద్రం ప్రారంభం..**



**అమీన్‌పూర్, ఆగస్టు 2 (మీడియా టుడే):** బీరంగూడ డివిజన్ పరిధిలో ఆధునిక కంప్యూటర్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎస్ఏ కంప్యూటర్స్ -- సేల్స్ అండ్ సర్వీసెస్ సంస్థను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ సేవలు ప్రతి ఒక్కరికీ అత్యవసరమని అన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ ఉపకరణాలు, మరమ్మతు సేవలు, సాంకేతిక సహాయాన్ని ఒకే చోట అందించే ఎస్ఏ కంప్యూటర్స్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ యజమానులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మీడియా టుడే ఆగస్టు 2**

నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు, మహిళా వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని పరస్పరం స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్, ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్నేహం మనిషి జీవితంలో ఎంతో విలువైన బంధమని, ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు మంచి స్నేహబంధాలను కొనసాగించడం ద్వారా ఆనందం, ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. ప్రతిరోజూ వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, వాకర్స్ మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు .కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, స్టేడియం ఇన్‌చార్జి, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సభ్యులు కేశపాక అశోక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యక్షులు అమ్మద్ పాషా, సంగేపు శ్రీనివాస్, మనోహర్ గౌడ్, సహాయ కార్యదర్శులు గందు రవి గౌడ్, వెంగల బిక్షపతి, మాజీ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాన్యో శ్రీనివాస్, దొడ్డ రమేష్ గుప్త, లక్ష్మపతి, క్రాంతి, సురేందర్, సాంబయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సభ్యులంతా కలిసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోవడంతో మినీ స్టేడియం సందడి వాతావరణం నెలకొంది. ఆరోగ్యం, స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ వేడుకలు నిలిచాయి.




# జేడీ మల్లంపల్లిలో తీవ్ర నీటి కొరత: 15 రోజులుగా తాగునీటి ఎద్దడి

**పట్టించుకోని పాలకవర్గంపై యువ నాయకుడు మహమ్మద్ బాబుల్ ఆగ్రహం!**



**జేడి మల్లంపల్లి. ఆగస్టు 02,(మీడియా టుడే )** ములుగు జిల్లాలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన మేజర్ గ్రామ పంచాయతీల్లో ఒకటైన జేడీ మల్లంపల్లిలో గత 15 రోజులుగా తీవ్ర నీటి కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై యువ నాయకుడు మహమ్మద్ బాబుల్ తీవ్రంగా స్పందిస్తూ అధికారుల, పాలకుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. గ్రామంలోని కెనాల్ దగ్గర ప్రధాన తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయి 15 రోజులు దాటుతున్నా కనీస మరమ్మతులు చేయకపోవడమే ఈ నీటి కొరతకు ప్రధాన కారణం. ఒకవైపు పగిలిన పైప్‌లైన్ నుండి లీకై నీరంతా వృథాగా పోతుంటే, మరోవైపు ఇళ్లలో రోజువారీ అవసరాలకు కనీసం చుక్క నీరు దొరక్క గ్రామస్థులు అల్లాడిపోతున్నారు. కళ్లెదుటే నీరు లీక్ అవుతున్నా సంబంధిత అధికారులు, పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై యువ నాయకుడు మహమ్మద్ బాబుల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేజర్ పంచాయతీలో ప్రజలకు కనీస తాగునీరందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కెనాల్ దగ్గర పగిలిన పైప్‌లైన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తాగునీటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు; లేనిపక్షంలో గ్రామస్థులను సమీకరించి పంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# “వ్యక్తి కంటే వ్యవస్థ గొప్పది”

**గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి బహిరంగ విజ్ఞప్తి**

**“రాజ్యాంగం, చట్టపాలన (Rule of Law), ప్రజాస్వామ్య సంస్థల కంటే ఏ వ్యక్తీ గొప్పవాడు కాదు”**

**వి. రవికృష్ణ - న్యాయవాది, సామజిక కార్యకర్త**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 02:** వి. రవికృష్ణ న్యాయవాది, సామజిక కార్యకర్త గౌరవ ముఖ్యమంత్రి గారికి ఇలా విజ్ఞప్తి చేశారు. చెరువులు, నీటి వనరులు, ప్రభుత్వ భూములు, పార్కులు మరియు ఇతర ప్రజా ఆస్తులను ఆక్రమణల నుండి రక్షించాలనే ఉన్నత లక్ష్యంతో హైడ్రా న్ణ=ూూ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ లక్ష్యానికి ప్రతి చట్టాన్ని గౌరవించే పౌరుడు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. అయితే, ఇటీవల హైడ్రా న్ణ=ూూ వ్యవహారంపై తెలంగాణ గౌరవ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు, వ్యక్తం చేసిన ఆందోళనలు, ఇచ్చిన ఆదేశాలు సంస్థాగత జవాబుదారీతనం, చట్టపాలన (=బశ్రీవ శీట ూఖష) మరియు న్యాయస్థానాల ఆదేశాల అమలుపై అత్యంత కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ప్రజా డొమైన్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, గౌరవ హైకోర్టు హైడ్రా పనితీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రస్తుత కమిషనర్ స్థానంలో మరో సమర్థ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించింది. అనంతరం, హైడ్రా ఒక “సమాంతర ప్రభుత్వం (Parallel Government)”లా పనిచేస్తోందా అనే ప్రశ్నను కూడా న్యాయస్థానం లేవనెత్తింది. ఇటువంటి వ్యాఖ్యలు ఏ ప్రభుత్వమూ అత్యంత గంభీరంగా పరిగణించాల్సినవే. ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలో ప్రభుత్వం లేదా ఏ ప్రభుత్వ సంస్థకైనా కోర్టు ఆదేశంతో విభేదించే హక్కు ఉంది. అయితే ఆ విభేదాన్ని వ్యక్తపరచడానికి చట్టబద్ధమైన మార్గం అప్పీల్ చేయడమే. సంబంధిత కోర్టు ఆదేశాలను ఉన్నత న్యాయస్థానం నిలిపివేసే వరకు లేదా రద్దు చేసే వరకు, వాటిని గౌరవించి అమలు చేయడం ప్రతి ప్రభుత్వ అధికారి రాజ్యాంగబద్ధ బాధ్యత. అదే సమయంలో హైడ్రా పై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే, చట్ట అమలు సమానంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలి. మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న నా ఫిర్యాదులు. గత మూడు సంవత్సరాలుగా అమీన్పూర్, బీరంగూడ ప్రాంతాల్లో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై నేను అనేక ఫిర్యాదులు సమర్పించాను. వాటిలో ముఖ్యమైనవి:(1): శంభునికుంట (సర్వే నం. 765): మొత్తం 22 ఎకరాల 12 గుంటల శికం భూమిలో సుమారు 14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పాండు రంగారెడ్డి గారికి చెందిన వాణిజ్య భవనాలు కూడా ఉన్నట్లు ఫిర్యాదుల్లో పేర్కొనబడింది. (2): ప్రభుత్వ సర్వే నం. 462: మొత్తం 3 ఎకరాల్లో సుమారు 2 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. అందులో ఒక ఎకరానికి పైగా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పాండు రంగారెడ్డి గారి ఆధీనంలో ఉన్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. తహసీల్దార్ ఫిర్యాదు ఆధారంగా హైడ్రా గతంలో కూల్చివేత చర్యలు చేపట్టినప్పటికీ, అదే భూమి మళ్లీ ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. (3): సర్వే నం. 993: మొత్తం 423.30 ఎకరాల్లో సుమారు 100 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. (4): సర్వే నం. 1000 సుమారు 2 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. (5): బండంకొమ్ము చెరువు: మొత్తం 17 ఎకరాల్లో సుమారు 10 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. (6): అమీన్పూర్ పెద్ద చెరువు: ఖీూ మరియు బఫర్ జోన్ భూముల్లో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ఆక్రమణలపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు సమర్పించాను. ఈ ఫిర్యాదులన్నింటినీ ఇతర ప్రాంతాల్లో చేపట్టిన చర్యల మాదిరిగానే సమాన ప్రాధాన్యత, పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి మరియు చట్టబద్ధ ప్రమాణాలతో పరిశీలించాలని వినమ్రంగా కోరుతున్నాను. హైడ్రా కు ఏ విధమైన నాయకత్వం అవసరం? ఇది ఏ ఒక్క అధికారిపై లేదా ఐపిఎస్ ఞూూ అధికారుల సామర్థ్యంపై విమర్శ కాదు. ఐపిఎస్ అధికారులు శాంతిభద్రతలు, నేర నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రత వంటి అంశాల్లో అత్యున్నత శిక్షణ పొందిన అధికారులు. వారి సేవలు దేశానికి అమూల్యమైనవి. అయితే హైడ్రా ప్రధాన బాధ్యతలు ప్రధానంగా ఈ క్రింది అంశాలకు సంబంధించినవి:రెవెన్యూ పరిపాలన;భూ రికార్డులు, సర్వేలు, హద్దు వివాదాలు;చెరువులు, నీటి వనరులు, సాగునీటి ఆస్తుల పరిరక్షణ;ఔూూూ మరియు పర్యావరణ చట్టాల అమలు;మున్సిపల్ మరియు టౌన్ ప్లానింగ్ చట్టాల అమలు;భూ ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు;రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, ఎవీణూూ తదితర శాఖల మధ్య సమన్వయం;కోర్టు ఆదేశాల అమలు;సంక్లిష్ట భూ పరిపాలనా సమస్యల పరిష్కారం. ఈ విధులు ప్రధానంగా పరిపాలన, రెవెన్యూ మరియు భూ నిర్వహణకు సంబంధించినవి. అందువల్ల, నా వినమ్ర అభిప్రాయం ప్రకారం హైడ్రా కు నాయకత్వం వహించే బాధ్యతను అనుభవజ్ఞుడైన ఐఏఎస్ ఞూూ అధికారికి అప్పగిస్తే శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుంది, చట్టపరమైన లోపాలు తగ్గుతాయి, పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది, ప్రజల్లో విశ్వాసం బలపడుతుంది. అదే విధంగా హైడ్రా కు బలమైన, సమర్థమైన న్యాయ బృందాన్ని ఏర్పాటు చేయడం కూడా అత్యంత అవసరం. ప్రతి చర్య చట్టబద్ధంగా ఉండేలా, కోర్టు ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేసేలా, అనవసరమైన వ్యాజ్యాలు మరియు ప్రతికూల న్యాయ వ్యాఖ్యలను నివారించేలా ఆ బృందం పనిచేయాలి. చివరిగా ...ప్రభుత్వం పదేపదే “ఆక్రమణదారులను ఎవరినీ వదిలిపెట్టము” అని ప్రకటిస్తోంది. ఆ సూత్రాన్ని నిజంగా అమలు చేయాలంటే, అది ప్రభావశీలులు, రాజకీయ నాయకులు, సామాన్యులు అనే తేడా లేకుండా అందరికీ సమానంగా వర్తించాలి. చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రమే ప్రజల విశ్వాసానికి పునాది. హైడ్రా విజయాన్ని కూల్చివేసిన భవనాల సంఖ్యతో కాదు...చట్టపాలన (Rule of Law)Ñ చట్టం ముందు సమానత్వం (Equality before Law)Ñ పారదర్శకత (Transparency); జవాబుదారీతనం (Accountability) Ñప్రకృతి వనరుల పరిరక్షణ;పర్యావరణ న్యాయం (Environmental Justice)Ñరాజ్యాంగం మరియు న్యాయవ్యవస్థ పట్ల గౌరవం.. .వీటిపట్ల చూపే నిబద్ధతతో కొలవాలి. నేను ఈ సూచనలను ఎవరిపైనా వ్యక్తిగత విమర్శతో చేయడం లేదు. ప్రజా ప్రయోజనం, రాజ్యాంగ పరిరక్షణ, చట్టపాలన మరియు ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతం అనే ఏకైక ఉద్దేశంతో ఈ విజ్ఞప్తి చేస్తున్నాను. వ్యక్తులు శాశ్వతం కాదు... వ్యవస్థలే శాశ్వతం.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనం అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 2:**
శేరిలింగంపల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో బోనాల పండుగ ప్రారంభమైంది. ఈ సందర్భంగా గోపి నగర్ లోని చింతకింద రవీందర్ గౌడ్, గచ్చిబౌలి లోని సందీప్ రెడ్డి ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలకు హాజరైన, రాష్ట్రంలో మంచి వాతావరణం, వర్షాలు, కాలం కాలవని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, సకల జనులు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన అన్నారు.

## బుర్రాఫూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ--మైసమ్మ బోనాల వేడుకలు




**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 2**
పిట్లం మండలం బుర్రాఫూర్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ కట్ట, మైసమ్మ బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## శాకంబరీ దేవిగా దర్శనం ఇచ్చిన ఏడుపాయల వన దుర్గ భవాని మాత



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 2**
తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దుర్గ అమ్మవారి ఆలయాల్లో ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం అత్యంత ప్రాచీనమైనది మరియు కొలిచిన భక్తులకు కొంగు బంగారమే నిలిచే వనదేవతగా భక్తులకు ప్రగాఢ విశ్వాసం. ఆషాడ మాసం మూడో ఆదివారం సందర్భంగా వేకువజామునే మంజీరా జలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించి అనంతరం వివిధ రకాల ఫలాలతో అమ్మవారిని అలంకరించి అర్చన హారతి ఇచ్చి భక్తులకు దర్శనాన్ని కలుగజేశారు. ఆలయ అధికారి వీరేశం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బందితోపాటు పోలీసులతో తగిన బంధవస్తు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## రైతు వేదికలకు భద్రత కరువు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని పలు రైతు వేదికలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది కొన్ని ప్రాంతాల్లో దొంగలు ఎత్తుకెళ్లినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఈడి టీవీలు, ఫర్నిచర్, ఇతర సామాగ్రి,భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతుంది. సిద్దాపూర్ రైతు వేదిక ఊరి బయట ఉండడంతో కాపలా లేక ఇబ్బందులు నెలకొన్నాయి. రైతు వేదికల భద్రతపై అధికారులు దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

### అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సంబరాలు



**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 2):**
స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం మార్నింగ్ వాక్ అనంతరం సభ్యులు స్నేహబంధానికి ప్రతీకగా ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం డ్యాన్సులు, నృత్యాలతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటూ స్నేహితుల దినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ చందునాయక్ మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం కలిసి నడవడం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆప్యాయత, అనుబంధం, స్నేహం మరింత బలపడుతుందని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యుల మధ్య ఏర్పడిన అనుబంధం ఒక కుటుంబ బంధంగా మారిందని, జీవితంలో ఇలాంటి ఆనంద క్షణాలు అరుదుగా లభిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు బషీర్ తన కవితలతో ఆకట్టుకోగా, చందునాయక్ రచించిన స్నేహ కవితకు సభ్యుల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం స్టేడియం నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి స్నేహితుల దినోత్సవం సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పారు. ర్యాలీకి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, కోశాధికారి పోల శ్రీనివాసులు, రూపుల నాయక్, బషీర్, సాయిరాం, పూర్వ అధ్యక్షులు భగీరనాథ్, భాస్కర్, స్వామి, నర్సోజి, నిరంజన్, రాములు, జమీర్, ఖాదర్, ప్రకాష్, శ్రీకాంత్, బిచ్చ నాయక్, రిటైర్డ్ ఎమ్మార్వో ఇక్బాల్, మాధవాచారి, శివరామకృష్ణ, ఖదీర్, హరి, సాదిక్, నిరంజన్. ప్రియాంక, నగేష్, శ్రీనివాసులు, సామ్య, రాందాసు, పరమేశ్వర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అచ్చంపేట మీడియా టుడే (ఆగస్టు 2):**
నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్నపూర్వ విద్యార్థులు అందరూ చాలా కాలం తర్వాత మళ్లీ ఒకచోట కలిసి, చిన్ననాటి, పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడం, పాత స్నేహితులు, ఉపాధ్యాయులను కలుసుకోవడం మరియు తమ అనుభవాలను పంచుకోవడం.?ఇది సాధారణంగా ఒక సంతోషకరమైన, భావోద్వేగభరితమైన మరియు ఆత్మీయమైన కార్యక్రమం ఆదివారం నిర్వహించుకున్నారు. ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే దానికి దారం గురువు, మనము మంచి స్థానములలో కొనసాగుతున్న మంటే దానికి మూలాధారం మన తల్లిదండ్రులు, మన గురువులు మరియు మన స్కూల్ మన పట్టుదల ఆ దైవం మన గురువులని మన స్కూల్ ని మన స్నేహితులని కలిసేందుకు వారితో కొంత సమయం గడిపేందుకు ఇదో మంచి అవకాశం అని ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని. తను చదువుకునే రోజులు చేసే అల్లరి స్నేహితుల కోసం వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ అందరు కలుసుకుని ఆనందంగా గడిపారు. కొండనాగుల గ్రామం బల్మూరు మండలం జిల్లా నాగర్ కర్నూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు. 1997-1998 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వాట్సప్ వేదికగా రెండు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించు కున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన టీచర్లను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు.. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుం టూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు



చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులుమాట్లాడుతూ ..తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న నగర సీపీ సజ్జనర్

### బోనాల ఉత్సవాల్లో తొలిసారిగా ఏఐ సాంకేతికతతో క్రౌడ్ మేనేజ్మెంట్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 02:**
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టువస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ... భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్‌దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలకు దాదాపు 2,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో ఏటా పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని తొలిసారిగా ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిఘా వ్యవస్థను మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక ఏఐ వ్యవస్థ ద్వారా ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలతో ముఖాలను విశ్లేషించే 'ఫేషియల్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నామన్నారు. దీనివల్ల పాత నేరస్థులు, గొలుసు దొంగలు, జేబుదొంగలను తక్షణమే గుర్తించి అప్రమత్తమయ్యే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. అలాగే ఆలయంలోకి వచ్చే, వెళ్లే భక్తుల సంఖ్యను క్యూ మేనేజ్‌మెంట్ ద్వారా కచ్చితంగా లెక్కిస్తామని పేర్కొన్నారు. ఆలయం లోపల వివిధ విభాగాలు, క్యూలైన్లలో భక్తుల రద్దీ సాంద్రతను 'థ్రెషోల్డ్ మ్యాపింగ్' ద్వారా నిరంతరం విశ్లేషిస్తూ, పరిమితికి మించి రద్దీ పెరిగితే ముందస్తు చర్యల ద్వారా తొక్కిసలాటలు జరగకుండా నివారిస్తామని స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, తదితర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, జాతర విజయవంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ డీసీపీ శ్రీమతి రక్షిత కృష్ణమూర్తి, ఐపీఎస్, ట్రాఫిక్-1 డీసీపీ శ్రీ అవినాశ్ కుమార్, ఐపీఎస్, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నష ముక్ భారత్ కార్యక్రమాన్ని వీక్షించిన కళాశాల విద్యార్థులు

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో "నషా ముక్త్ భారత్" కార్యక్రమం నిర్వహణ .ప్రధానమంత్రి నరేంద్ర మోదీలి వీడియో సందేశాన్ని కళాశాల. విద్యార్థులు వీక్షించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం, దేశానికి నష్టం జరుగుతుందని ప్రధాని హెచ్చరిక చేశారు. యువత దేశభక్తి, నైపుణ్యాలు, దార్శనికతతో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. గీతాంజలి ఆధ్వర్యంలో విద్యార్థులు వీక్షించారు. యువత దేశభక్తితో మెలిగి దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు హజీరా ప్రవీణ, దీపిక, సుధాకర్, హుస్సేన్, బిల్కీస్ పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మత్తు వ్యసనాల నివారణపై అవగాహన పొందారు.



### చిత్తా పురం, టేకుల సోమవారం, గురునాథ్ పల్లి గ్రామాలలో

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

### యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నరేష్, ఎం.డి. యాకుబ్, అనిల్ లు ఎన్నిక

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 02**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం టేకుల సోమవారం గురునాథ్ పల్లి గ్రామాలకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మండల పరిధిలోని గ్రామాలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను అదివారం నిర్వహించడం జరుగినది. వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురునాథ్ పల్లి, చిత్తా పురం, టేకుల సోమారం గ్రామల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతన కమిటీలకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరముల నవీన్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగూరి బాలు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొంతం నవీన్, మండల ఉపాధ్యక్షులు ఓర్సు మనోజ్ పలుసం మత్స్యగిరి, మండల ప్రధాన కార్యదర్శి తోట సాయి, మధు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, ఆగస్టు 3, 2026

## బుర్నాపూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ--మైసమ్మ బోనాల వేడుకలు



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 2**

పిట్లం మండలం బుర్నాపూర్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ముత్యాల పోచమ్మ కట్ట, మైసమ్మ బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 02**



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపి వివరాల ప్రకారం చీర్యాల గ్రామం ఇందిరమ్మ కాలనీకి చెందిన మంద నర్సింహులు వయసు 35 సంవత్సరాలు సూపర్వైజర్ పనిచేస్తా తను విధులు నిర్వహణకై బైక్ పై బండ్లగూడ నుండి రాంపల్లి చౌరస్తా వైపు వెళ్లే క్రమంలో రాంపల్లి క్రాస్ రోడ్ వద్ద గల మహేంద్ర షోరూం సమీప చేరుకోగానే వెనుకగా వచ్చిన లారీ డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ అకస్మాత్తుగా కుడివైపు మళ్లించి మృతుడు మోటార్ సైకిల్ ను బలంగా ఢీకొట్టడంతో డివైడర్ పై పడగా తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని వారు తెలిపారు.

## ఈనెల 7న బెంగళూరులో జరిగే అఖిలభారత ఓబిసి మహాసభ గోడపత్రిక విడుదల

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2):**





నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో నేడు ఆగస్టు 7న తేదీన బెంగుళూర్ లో జరిగే అఖిల భారత ఓబీసీ మహాసభ కి సంబంధించిన వాల్ పోస్టర్ ను బీసీ నేతలు ఆదివారం అచ్చంపేట పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కుల సంఘాల ప్రతినిధులు మరియు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ

### -పిల్లల చదువు, భార్యకు ప్రభుత్వ ఉద్యోగ కల్పనకు హామీ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 02 :**

ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బేతెల్లి రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజేందర్ రెడ్డి పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే ఆయన సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించిన ఎమ్మెల్యే, అవసరమైన సహాయ సహకారాల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## వర్షాలుకురవాలనికట్టమైసమ్మ తల్లికిపూజలు

**నేలకొండపల్లి ఆగస్టు 2 మీడియా టుడే ప్రతినిధి**





నేలకొండపల్లిమండల పరిధిలోని భైరవుని పల్లి గ్రామంలో గలమాదిగలచేపల చెరువుకుంటలవద్ద ఉన్నకట్ట మైసమ్మ తల్లికి ఆదివారం ముక్కు చెల్లించి. సకాలంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతను ఆరాధించారు. ఈ కార్యక్రమానికిచేపల కౌలుదారుడు రాంబాబు ఆధ్వర్యంలో ఈ పూజకార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్దపాక వెంకటేశ్వర్లు. పెద్దపాక రామదాసు. మాతంగి రాజు. వెంకటేశ్వర్లు. అర్జున్. గోపి. ఉపేంద్ర. పెద్దపాకసత్యం. పెద్ద పాక క్రీస్తునాదం. తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రార్థన చేశారు.

## విష్ణు సాయి పాలీ క్లినిక్ లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి

### జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలి- పిడిఎస్యు నాయకులు అల్తాఫ్ షేక్




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డులో నిర్వహిస్తున్న విష్ణుసాయి పాలి క్లినిక్లో జరుగుతున్న అక్రమ వైద్య కార్యకలాపాలకు సంబంధించిన తమ వద్ద ఉన్న పూర్తి ఆధారాలను ఆదివారం మీడియా ప్రతినిధుల సమక్షంలో పి డి ఎస్ యు నాయకులు అల్తాఫ్ షేక్ వెల్లడించారు. ఈ సందర్భంగా అల్తాఫ్ షేక్ మాట్లాడుతూ, విష్ణుసాయి పాలి క్లినిక్కు సంబంధించి తాము చేసిన ఫిర్యాదులు కేవలం ఆరోపణలు మాత్రమే కాదని, వాటికి సంబంధించిన పత్రాలు, సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ద్వారా సేకరించిన వివరాలని, సంబంధిత అధికారులకు సమర్పించిన ఫిర్యాదుల ప్రతులు, ఫోటోలు, వీడియోలు మరియు ఇతర ఆధారాలను పాత్రికేయుల ముందు ఉంచామని తెలిపారు. ఈ ఆధారాలపై సంబంధిత శాఖలు వెంటనే సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. విష్ణుసాయి పాలి క్లినిక్తో కుమ్మక్కై పనిచేస్తూ రోగులకు నకిలీ లేదా తప్పుదారి పట్టించే ల్యాబ్ రిపోర్టులు ఇస్తున్నట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అందువల్ల చిరు హెల్త్ కేర్ డైగ్నోస్టిక్ వ్యవహారంపై కూడా సమగ్ర విచారణ జరిపి, చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినట్లు తేలితే ఆ సంస్థపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య పరీక్షల పేరుతో ప్రజలను మోసగించే వ్యవస్థపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్య శాఖ), జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎం అండ్ హెచ్ ఓ) జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మరియు అచ్చంపేట ఎస్ డి పి ఓ లకు ఫిర్యాదులు అందజేసినట్లు తెలిపారు. అచ్చంపేట ఎస్ డి పి ఓ కి కూడా పూర్తి ఆధారాలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని అల్తాఫ్ షేక్ పేర్కొన్నారు. బంధిత అధికారులు 7 రోజుల్లోగా సమగ్ర విచారణ పూర్తి చేసి, చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినట్లు తేలితే విష్ణుసాయి పాలి క్లినిక్ను సీజ్ చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం రిమాండ్కు పంపాలని, అలాగే ఈ వ్యవహారంలో పాత్ర ఉన్నట్లు తేలితే చిరు హెల్త్ కేర్ డైగ్నోస్టిక్ను కూడా సీజ్ చేసి సంబంధిత నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య సేవల పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని, అక్రమ వైద్య వ్యవస్థలను నిర్మూలించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువు కాదని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. 7 రోజుల్లోగా సంబంధిత అధికారులు తగిన చర్యలు ప్రారంభించకపోతే, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు మరియు ప్రజలను కలుపుకొని భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రకటిస్తామని, నిరసనలు, ధర్నాలు, ముట్టడులు మరియు చట్టబద్ధ ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య హక్కు కోసం తమ పోరాటం చివరి వరకు కొనసాగుతుందని అల్తాఫ్ షేక్ స్పష్టం చేశారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

## ఆగస్టు 10న జరిగే జైల్ భరో"ను జయప్రదం చేయండి

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 2.**

సూర్యాపేట నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడు కునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో"ను జయప్రదం చేయాలని, ఈ జైల్ బరో ఉద్యమానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం, ప్రజా సంఘాల జిల్లా స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని. మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్టలు చేస్తుందన్నారు. అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య వ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నాయన్నారు. భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు 10వ తేదీన సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గ కేంద్రాల్లో రాస్తారోకో ( జైల్ భరో) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జైల్ బరోలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**సిపిఎం లో చేరిక.**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త చోల్లేటి రమణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరగా ఆయనకు ఎర్ర జెండా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సిపిఎం చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై అనేకమంది సిపిఎం పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కాపాడు కుంటామని హామీ ఇచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శిమల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగరపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాక లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, బుర్ర శ్రీనివాస్, షేక్ సైదా, మద్దెల జ్యోతి, కొప్పుల రజిత, జూలకంటి విజయలక్ష్మి, వట్టపు సైదులు, మిట్ట గనుపుల ముత్యాలు, దండ వెంకటరెడ్డి, మేకన బోయిన శేఖర్, దుగ్గి బ్రహ్మం, నాయకులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు, వల్లపుదాసు సాయికుమార్, పోషణ పోయిన హుస్సేన్, జంపాల స్వరాజ్యం, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వజ్జా శ్రీనివాస్, దేవరకొండ యాదగిరి, సోమపంగా జానయ్య, పోలోజు సైదులు, కడెం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత సిఐ సత్యనారాయణ గౌడ్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 2 :**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో స్నేహితుల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం పట్టణ ప్రజలకు గ్రీన్ ఛాలెంజ్ తెల్పిన సి. ఐ సత్యనారాయణ గౌడ్ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకులు జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ గౌడ్, పట్వారి తులసి, పట్వారి గోపికృష్ణ కలిసి స్టేషన్లో మొక్కలు నాటి పట్టణ ప్రజలకు చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్ల పోలీస్ శాఖకు గ్రీన్ చాలెంజ్ తెలిపారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్నేహితుల దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో స్నేహితులతో కలిసి మొక్కలు నాటి గ్రీన్ ఛాలెంజ్ తెలపాలని వచ్చే భావితరాలకు ఉపయోగపడే సేవలు అందించాలని కోరారు. పట్వారి తులసి ఆర్మూర్ స్టేషన్ కి తమ వంతు మొక్కలను అందించి పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న పట్వారి తులసి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా, కార్మిక, కర్షక సమస్యలపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు

### మూడోసారి ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ రావు ఎన్నిక

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ : ఆగస్టు 2**




ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే ప్రతి సమస్యపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు అన్నారు. ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఆదివారం స్థానిక ధర్మ బిక్షం భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటియుసి సూర్యాపేట మూడవ జిల్లా మహాసభలు ఉత్సాహవంతంగా జరిగాయని 5100 సభ్యత్వాలు పూర్తి చేసుకోగా 350 మంది ప్రతినిధులతో సభ విజయ వంతంగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ లిమిటేషన్ ఎత్తివేసి అందరికీ వర్తించేలా చూడాలన్నారు. చిన్న పెద్ద పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించా లన్నారు. అలాగే చివ్వెంల మండలం రావుస్ ఫార్మా కంపెనీలో నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఈ విషయమై లేబర్ కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎల్నీఓ ప్రభావంతో వర్షాభావ పరిస్థితి నెలకొన్నందున తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రాజెక్టుల్లో ఉన్న నీటితో చెరువులను నింపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 2500 లు, ఆటో కార్మికులకు నెలకు పదిహేను వేల జీవనభృతి అమలు చేయాలన్నారు. ప్రస్తుతం సూర్యాపేట రైలు మార్గం ప్రజలకు కలగానే మిగిలిందని బుల్లెట్ ట్రైన్ విషయంలో అలైన్మెంట్ మార్చడం సరికాదని మొదట అనుకున్న ప్రకారంగా నార్కెట్పల్లి నకిరేకల్ సూర్యాపేట మీదుగా అమరావతి అలైన్మెంట్ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ బుల్లెట్ ట్రైన్ రాకతో సూర్యాపేట ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవే కాకుండా ఇంకా అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రతినిధులందరి ఆమోదం మేరకు 35 మందితో ఏఐటియుసి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 15 మంది కార్యవర్గ సభ్యులు, 9 మంది ఆఫీస్ బేరర్స్ తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు సమక్షంలో కమిటీ వేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ రావు, గౌరవ అధ్యక్షులుగా దంతాల రాంబాబు, అధ్యక్షులుగా జడ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గూగులోతు రాజారాం, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, నకిరకంటి కవిత, ఆర్గనైజర్ గా ఎస్కే లతీఫ్, సహాయ కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా రాఘవరెడ్డి, గౌరవ సలహాదారులుగా చామల అశోక్ పోతురాజు సత్యనారా యణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజారాం, సుధాకర్ రెడ్డి, గౌరవ సలహాదారు చామల అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, ఆగస్టు 3, 2026

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 2):**
తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం రాష్ట్ర మహాసభల కరపత్రం గిరిజన సంఘం అధ్యక్షులు దేశ నాయక్ జిల్లా అధ్యక్షులు, రవి నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అశోక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, ఎం. తిరుపతి నాయక్, కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు 2026 సెప్టెంబర్ 27 28 తేదీలలో హైదరాబాద్ ఓల్డ్ సిటీ ప్రాంతంలోని సంతోష్ నగర్ లో ఈ మహాసభలు జరుగనున్నాయని, ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు తాను నాయక్, నంగార ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి గిరిజనుల సహకారం ఎంతో అవసరం ఉందని ఈ చారిత్రక సాంస్కృతిక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, అనేకమంది గిరిజన కళాకారులు విశేష ప్రతిభ కనబరుస్తు మారుమూల తాండాలలో వందలాదిమంది యువజన గిరిజనులు అత్యధికంగా తరలిరావాలని, ఈ సందర్భంగా గిరిజనులకు విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

# సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ నూతన మండల కమిటీ ఎంపిక



**కోదాడ:-ఆగస్ట్ 2(మీడియా టుడే )**
ఈరోజు సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ విస్తరణ లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నూతన మండల అధ్యక్షులు, కార్యదర్శుల ఎన్నిక ప్రక్రియ లో భాగంగా ఈరోజు కోదాడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలను కోదాడ మండలం గణపవరం గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మోడ్రన్ కబడ్డీ మండల అధ్యక్షులుగా మిర్యాల కృష్ణ మోడ్రన్ కబడ్డీ మండల ప్రధాన కార్యదర్శిగా కుంటి గొర్ల రవీందర్ మండల కోశాధికారిగా సయ్యద్ రఫీ మండల ఉపాధ్యక్షులుగా అన్నెం వెంకట్ రెడ్డి మండల సహాయ కార్యదర్శిగా మిరియాల హరీష్ లను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి ప్రతిభగల క్రీడాకారులను వెలికితీయడం కొరకు మండల కేంద్రాలలో మెగా మోడ్రన్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తామని ఆ టోర్నమెంట్లు ద్వారా మండల స్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దటమే మా ప్రధాన లక్ష్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అంచురి శ్రీధర్ రెడ్డి, గుండ్లపల్లి రవి (పిడి), కుంటి గొర్ల బసవయ్య, కొప్పుల సత్యనారాయణ రెడ్డి, బండారు ముడియాల నరేష్ రెడ్డి , బండారి వీరేష్ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుడు ఉప్పాల నరేష్ కబడ్డీ క్రీడాకారుడు మరియు క్రీడాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# కామ్రేడ్ గౌరెల్లి నరసయ్య మృతదేహానికి సిపిఐ జెండా కప్పి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**మీడియా టుడే, ఆగస్టు 02/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో కామ్రేడ్ గౌరెల్లి నరసయ్య మృతిచెందారు. నరసయ్య మృతదేహానికి సిపిఐ మోటకొండూరు మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డిలు సిపిఐ జండా కప్పి నివాళు లర్పించారు.అనంతరం మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం మాట్లాడుతూ నరసయ్య తన చిననాటి నుండి సిపిఐ పార్టీ పోరాటాలకు ఆకర్షించి ఆత్మకూరు (ఎం)మండలం చాడ గ్రామంలో మచ్చ శ్రీహరితో ఎన్నో భూ పోరాటాలలో పాల్గొన్న నాయకుడు గౌరెల్లి నరసయ్య. ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు కుటుంబ సభ్యులకు పగాడ సానుభూతి తెలుపుతూ ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి సుప్పరి సోములు,రాపాక నరసింహులు ,సొప్పరి భాగ్యమ్మ,ఎండి ఇసుభ,సొప్పరి సాయిలు,దేవాలయ ముస్తాల రాములు, రాపాక ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం ఓపెన్ జిమ్ లో స్వచ్ఛ భారత్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 2 :**



ఆర్మూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో గల ఓపెన్ జిమ్ ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిమ్లో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు ఎంతో మంది ఈ జిమ్లో వ్యాయమాలు చేస్తుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జిమ్ ఆవరణ మొత్తం శుభ్రం చేశామన్నారు. దీనికి మా స్వచ్ఛంద సంస్థ సభ్యులతో పాటు స్థానికులు ఎంతో చేయూదనందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి వారం ఒక గంట అనే నినాదంతో 65 వారాలుగా ఈ స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే మా ధ్యేయమని ఇందుకోసం ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యాదయ్య, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్, వేద రాజ్ కుమార్, శ్యాంసుందర్, డ్రైవింగ్ స్కూల్ వేణు, చోల మండల్ రాకేష్, కుతాడి ఎల్లయ్య, నరేంధర్, రమేష్, రాహుల్ రాజ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాసనసభ హామీల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సన్మానం

**పదవీ బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ఎస్గి గ్రామ బాధ్యులు రహీం ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**నారాయణఖేడ్:** నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు (మీూా) డాక్టర్ సంజీవరెడ్డి గారు తెలంగాణ శాసనసభ హామీల కమిటీ ఛైర్మన్‌గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఎస్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు రహీం గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్గి గ్రామ బాధ్యులు రహీం మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్ సంజీవరెడ్డి గారికి ఈ కీలకమైన పదవి దక్కడం పట్ల ఎస్గి గ్రామ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఎమ్మెల్యే గారి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ హీనా బేగం, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్ చిస్తి, ఎస్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తయాబ్ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడిఖమ్మంజిల్లాఉద్యమకారులఅధ్యక్షుడు తెలగొర్లలింగస్వామికిఘనసన్మానం

**నేలకొండపల్లిఆగస్టు2మీడియా టుడే ప్రతినిధి**



ఉమ్మడిఖమ్మంజిల్లాఉద్యమకారుల సంఘం అధ్యక్షుడిగా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామానికి చెందిన తెలగొర్ల లింగస్వామిఎన్నికైన సందర్భంగా ఆయన్ని ఆదివారం నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ కమిటీ, ఈసీ సభ్యులు ఘనంగాసన్మానించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య మాట్లాడుతూ, ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తూతెలగొర్లలింగస్వామి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం సొసైటీ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగాఅభినందనలు తెలియజేశారు.సన్మాన గ్రహీత తెలగొర్ల లింగస్వామిసొసైటీసభ్యులకుప్రత్యేకధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలోగేల్లా వెంకటరమణగుప్తా,దండారవీంద్రబాబు (కోశాధికారి)?మాజీఅధ్యక్షుడుగెల్లాజగన్మోహన్ రావునాయకులు వల్లంచట్ల భాస్కర రావు,పాలడుగు పూర్ణచంద్రప్రసాద్, ఏటుకూరివెంకటరామారావు,కనపర్తి కోటేశ్వరావు, ఎలమద్ది లెనిన్,పొనగాని శ్రీనివాస్, దేవి ప్రసాద్,చిట్లభాస్కరెడ్డి,దేవరశెట్టి లక్ష్మణరావు,చావా గణపతి రావు,దోసపాటి శేఖర్,రేగురి హనుమంతరావు,కాకాని ధన మూర్తి, షేక్ కాసిం సాహెబ్, నరసింహారెడ్డి,కట్టెకోలచిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి పెళ్లిరోజు,జన్మదిన వేడుకలు




**మీడియా టుడే న్యూస్, ఆగస్టు 02,గీసుకొండ**
మండలం లోని కొమ్మాల గ్రామంలో అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వప్న బాల కిషోర్ రెడ్డి పెళ్లి రోజు, జన్మదిన వేడుకలు కేకు కట్ చేసి వృద్ధులకు, పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 తర్వాత నిరుపేదలకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఇల్లు నిర్మిస్తామని, ఏబీఆర్ ఫౌండేషన్ లోని నిరుద్యోగులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లం బాలకిషోర్ రెడ్డి వారి వ్యాపారాలలో కొంత భాగం అందిస్తామని పిల్లలు సరిగ్గా చూడని వృద్ధ దంపతులకు రాబోయే దసరా నుండి ప్రతినెల ఉచితంగా నిత్యావసర వస్తువులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం మారెడ్డి, కక్కెర్ల సురేష్, కొమ్మాల ఉపసర్పంచ్ బట్టమేకల శివ కుమార్, గడ్డమీది కుమారస్వామి కక్కెర్ల గణేష్ బోనగాని రాజ్ కుమార్ బొమ్మినేని రాజిరెడ్డి గట్టు రజనీకర్ రెడ్డి చింతల రమేష్ సాయిలి మధు సాయిలి నరేందర్ మారబోయిన మహేందర్ జూలూరి చిన్న వెంకన్న వలుగుల ప్రభాకర్ ఈర్ల రాజు నల్లతీగల నరేష్ మారబోయిన అశోక్ సాయిలి రాము సాయిలి వినయ్ ఎండి సలీం అలీం పాషా అక్రమ్ అఖిల్ రెడ్డి భోగి శ్రీను మాచర్ల శ్రవణ్ గొల్లపల్లి శరత్ బైరగోని శ్రావణ్ చల్ల అమరేందర్ రెడ్డి,తాళ్ళపెల్లి రామచంద్రు,బిక్షపతి,స్వామి చౌహన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న భక్తులు,మాజీ సర్పంచులు నాగేశ్వర రావు, సరోజ స్వామి చౌహాన్



**మీడియా టుడే న్యూస్, ఆగస్టు 02,గీసుకొండ**
గీసుకొండ మండలం లోని కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని భక్తులు వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చి దర్శించు కున్నారు. స్వామి వారికీ అలంకరణ చేసి నూతన ధ్వజ స్టంబానికి పూలతో అలంకరణ చేసి ఆలయ వేద పండితులు రామాచార్యులు, ఫణింద్ర,విష్ణు లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు భక్తులకు అందచేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ పురం మాజి సర్పంచ్ అంకతి నాగేశ్వరావు,దశ్రు తండా మాజి సర్పంచ్ కేలోత్ సరోజస్వామి చౌహన్,బాధవత్ వీరన్న,భూక్య బాలు,వంకుడోత్ అమర్సింగ్,మాదిశెట్టి శ్రీనివాస్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి కుండలోంచి 'వాము పుస్తక ఆవిష్కరణ కుమ్మరుల బతుకు చిత్రాలు




**మీడియా టుడే, ఆగస్టు02/ఆలేరు ఆర్సీ:**
కుమ్మరుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విలువైన గ్రంథం -- వక్తలకు శుభాకాంక్షలు తెలిపిన దరిపల్లి ప్రవీణ్ కుమార్.డాక్టర్ అట్టెం దత్తయ్య సంపాదకత్వంలో ధ్రువ ఫౌండేషన్ అందిస్తున్న "తెలంగాణ బీసీ కథలు" శ్రేణిలో రెండవ గ్రంథంగా వెలువడిన "వాము (కుమ్మరుల బతుకు చిత్రాలు)" పుస్తకాన్ని ఆదివారం భువనగిరిలోని శ్రీ దరిపల్లి అనంత రాములు ఆడిటోరియం, కృషి ఐటిఐ క్యాంపస్‌లో ఘనంగా ఆవిష్కరించారు. కుమ్మరుల సంప్రదాయ వృత్తికి ప్రతీకగా మట్టి కుండలో దాచిన పుస్తకాన్ని ఆవిష్కర్త ఆచార్య రవిశంకర్, ప్రభుత్వ ఈఎన్‌టీ హాస్పిటల్, కోటి, హైదరాబాద్ ఆవిష్కరించగా సభికుల కరతాళ ధ్వనుల మధ్య కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్ సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు, సంచాలకులు, ప్రాచ్య పరిశోధనా సంస్థ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి మాట్లాడుతూ, "వృత్తి ఆధారిత సమాజాల చరిత్రను సాహిత్య రూపంలో భద్రపరచడం సమాజానికి ఎంతో అవసరం. 'వాము' వంటి గ్రంథాలు భావితరాలకు చారిత్రక ఆధారాలుగా నిలుస్తాయి" అని అన్నారు. విశిష్ట అతిథి ఆచార్య వై. వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాట్లాడుతూ, "కుమ్మరుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, వారి వృత్తి వైభవాన్ని ఈ గ్రంథం చక్కగా ఆవిష్కరించింది. ఇది పరిశోధకులు, విద్యార్థులు, సాహిత్యాభిమానులకు ఉపయోగపడే విలువైన పుస్తకం" అని పేర్కొన్నారు.విశిష్ట అతిథి దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (౧=ఖూ), యాదాద్రి భువనగిరి జిల్లా మాట్లాడుతూ, "కుమ్మరుల కళా వైభవాన్ని, శ్రమజీవుల జీవన గాథలను, వారి ఆత్మగౌరవాన్ని ఈ పుస్తకం ప్రతిబింబిస్తుంది. ప్రతి కుమ్మర కుటుంబంలో ఈ గ్రంథం ఉండాలి. సమాజ చరిత్రను సంరక్షించడంలో ఇటువంటి రచనలు ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు.ఆత్మీయ అతిథి డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్, దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం మాట్లాడుతూ, "సంప్రదాయ వృత్తులను భావితరాలకు పరిచయం చేయడంలో 'వాము' గ్రంథం ఒక గొప్ప ప్రయత్నం. యువత తమ మూలాలను తెలుసుకోవడానికి ఈ పుస్తకం దోహదపడుతుంది" అని అన్నారు.ఆత్మీయ అతిథి ఎదునూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ, "గ్రామీణ జీవనంలో కుమ్మరుల సేవలు చిరస్మరణీయం. అలాంటి వృత్తిదారుల జీవితాలను పుస్తక రూపంలో నిలపడం అభినందనీయం" అన్నారు. డాక్టర్ వాసరవేణి పరుశురాములు, తెలుగు ప్రభుత్వ అధ్యాపకులు, పుస్తక సమీక్షకులుగా మాట్లాడుతూ, ""వాము'లోని కథలు కుమ్మరుల జీవన వాస్తవాలను హృదయాన్ని హత్తుకునేలా చిత్రించాయి. ఈ గ్రంథం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుంది" అని పేర్కొన్నారు. నాంపల్లి సుజాత, "మంగలం పెంక" కథ రచయిత్రి మాట్లాడుతూ, "కుమ్మరుల బతుకును దగ్గరగా చూసిన అనుభవాలే ఈ కథకు ప్రేరణ. ఈ గ్రంథం పాఠకుల హృదయాలను తాకుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ సంపాదకులు ఎం. విప్లవ్ కుమార్, బొల్ల ప్రవీణ్ కుమార్, సీపతి కార్తీక్, ముష్టి నవీన్, సమన్వయకర్త ఎదునూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ జోజి, మారుపాక బిక్షపతి, యువత విభాగం నాయకుడు జీవిలికపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు ములుగు నరసింహ, గుమ్మిడెల్లి రమేష్, కొయ్యాడ లక్ష్మయ్య, కొయ్యాడ అశోక్, పాలబిందెల నర్సయ్య, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (౧=ఖూ) యాదాద్రి భువనగిరి జిల్లా 17మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, వివిధ గ్రామాల కుమ్మర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం ముగింపులో అతిథులను, రచయితలను, సంపాదక బృందాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. కుమ్మరుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే దిశగా "వాము (కుమ్మరుల బతుకు చిత్రాలు)" గ్రంథం ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీ పేదలకు వరం

**యాచారం,ఆగస్టు 2 (మీడియా టుడే):**




మండల పరిధిలోని గడ్డంమల్లయగూడా గ్రామానికి చెందిన విజయమోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ చెక్కురూ.45,000,జంగయ్య కుమార్తె వైద్య చికిత్స కోసం ఎల్వోసి ద్వారా రూ.2,50,000 మంజూరైంది.ఈ నిధులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో బాధిత కుటుంబాలకు అందించామని మాజీ సర్పంచ్ అర్చన జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేష్, జంగయ్య,శ్రీశైలం, మాజీ సర్పంచ్ అచ్చన జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ అశోక్, కాంగ్రెస్ మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ బీరప్ప, సీనియర్ నాయకులు పాండురంగ రెడ్డి, యాదయ్య,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ పీఏ వెంకటేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్) ఆగష్టు 02 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పీఏ వెంకటేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుల్ల జంపయ్య, జనరల్ సెక్రటరీ వాలు నాయక్ శ్రీను తదితరులు పాల్గొని వెంకటేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు

# ప్రజల సంక్షేమానికి విద్య వైద్యం పునాది

**భారతదేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న అమెరికా**

**ట్రంప్‌కు లొంగిపోయిన దేశ ప్రధాని మోదీ"**

**సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు02:రామన్నపేట,ప్రతినిధి**







రామన్నపేట:సిపిఎం రామన్నపేట మండల రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు కార్యక్రమం ఎంజీ గార్డెన్‌లో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు "ప్రస్తుత రాజకీయ పరిణామాలు"అనే అంశంపై రాజకీయ తరగతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రపంచ రాజకీయాలు,ఆర్థిక వ్యవస్థపై అమెరికా సామ్రాజ్యవాద విధానాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు.ప్రపంచంలోని చమురు సంపద కలిగిన దేశాలపై ఆధిపత్యం సాధించడం,తమ ప్రయోజనాలకు అనుకూలంగా లేని ప్రభుత్వాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకురావడం అమెరికా విధానంగా మారిందని పేర్కొన్నారు.అమెరికా విధానాలకు అనుగుణంగా భారత ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గారని ఆయన విమర్శించారు. ఈ విధానాల ప్రభావంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు--కార్మికులపై పెరుగుతున్న భారం వంటి పరిణామాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయని అన్నారు.దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే స్వతంత్ర ఆర్థిక విధానాలను అమలు చేయాలని,ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించేందుకు వామపక్ష శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.విద్యా,వైద్యాన్ని గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు.సిపిఎం రామన్నపేట మండల రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు నిర్వహించిన సమావేశంలో ఆయన "రాష్ట్ర రాజకీయ పరిస్థితులు -- ప్రజా సమస్యలు" అనే అంశంపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు.ప్రభుత్వ విద్య, వైద్య రంగాలపై తగిన శ్రద్ధ, నిధులు,సిబ్బంది నియామకాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించిన సర్వేలో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయులు,వైద్యులు, సిబ్బంది ఖాళీలు, తాగునీరు,మరుగుదొడ్లు, మందులు, వైద్య పరికరాల కొరత వంటి అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.ఈ సమస్యలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం,ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు,సిబ్బందిని నియమించడం,అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల సంక్షేమానికి విద్య వైద్యం పునాది రంగాలని, వాటిని బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా బొడ్డుపల్లి వెంకటేశం వ్యవగారించిగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్,కందుల హనుమతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, గన్నెబోయిని విజయభాస్కర్,నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బావండ్లపల్లి బాలరాజు,ఆవనగంటి నగేష్,తోలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, కార్యదర్శులు అంబటి మల్లారెడ్డి,మునికుంట్ల లెనిన్,పులి బిక్షం,అవనగంటి రవీందర్,గంగాదేవి మల్లేష్, అప్పం సురేందర్ మెట్టు శ్రవణ్ కుమార్,మేడి ముకుంద,శానాగొండ రాముపుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట ఆగస్టు 02. మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
సూర్యాపేట జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ కేంద్రంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణంలో 43 వ వార్డుకు చెందిన నామ రాంబాయమ్మ కు సీనియర్ సిటిజన్ సభ్యత్వ నమోదు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి సుజాత, బిక్షమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# "తరాల తీరందాటి-ఆశాకిరణమై నిలిచే 'జెన్ జీ'!"

## -ముహమ్మద్ ముజాహిద్



ఫోన్ స్క్రీన్‌కే పరిమితమైపోతున్నారనో- పెద్దల మాట అస్సలు వినడం లేదనో... సాంప్రదాయాలను పక్కనబెట్టేస్తున్నారనో నేటి యువత (జెన్ -జి )పై సమాజానికి కొండంత ఆందోళన! 'ఈ తరం ఏమైపోతోందో..' అని తల్లిదండ్రుల నిట్టూర్పులు, ఉపాధ్యాయుల గుసగుసలు. కానీ, నిజంగానే ఈ తరం ఒక సవాలా? లేక కొత్త వెలుగులు విరజిమ్మే ఆశాకిరణమా? లోతుగా చూస్తే... కాలంతో పాటు రూపుమార్చుకున్న ఓ అద్భుతమైన చైతన్యం ఈ తరం!

**మనసు విప్పి చూస్తే... నవతరం బంగారం!**

1997 నుండి 2012 మధ్య జన్మించిన పిల్లలను మనం 'జెన్ జీ' (జెన్ జీ ) అని పిలుచుకుంటున్నాం. నేడు వారు 16 నుండి 30 ఏళ్ల వయసులో ఉన్నారు. ఒకవైపు యవ్వనపు ఉత్సాహం, మరోవైపు సాంకేతిక విప్లవం... రెండూ కలసి వారిని ఒక ప్రత్యేకమైన తరంలా తీర్చిదిద్దాయి.పాత తరం దృష్టిలో వీరు కాస్త 'భిన్నం' కావచ్చు. కానీ చరిత్ర పుటలు తిరగేస్తే... లోకంలో ఏ పెద్ద మార్పు వచ్చినా, విప్లవం వికసించినా దానికి నాంది పలికింది యువతరం మాత్రమే! నాడు సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలను ప్రశ్నించిన దైవప్రవక్తలైనా,శాంతి-న్యాయాల కోసం పోరాడిన మహనీయులైనా... వారంతా తమ యవ్వనంలోనే ఆ మహా ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేటి 'జెన్ జీ' కూడా ఆ మార్పులోని భాగమే!

**వారిలో ఉన్న ఆ నాలుగు రత్నాలు!--**

పైకి కనిపించే అలకలు, కోపాలు, ఆన్‌లైన్ లోకాల వెనుక... ఈ తరం పిల్లల్లో అద్భుతమైన గుణాలు దాగి ఉన్నాయి: 1.నేర్చుకోవడంలో దిట్టలు ఎబిలిటీ టూ లెర్న్ : ఒక్క క్లిక్‌తో ప్రపంచ జ్ఞానాన్ని ఒడిసిపట్టుకుంటున్నారు. ఒకవైపు చదువుకుంటూనే, మరోవైపు కొత్త భాషలు, వంటలు, ఆర్ట్, కోడింగ్... ఇలా ఒకటేమిటి, ఏది కావాలన్నా ఆన్‌లైన్‌లో సెల్ఫ్-లెర్నింగ్‌తో దూసుకుపోతున్నారు. 2. అర్థమైతే మారే గుణం (ఎబిలిటీ టూ చేంజ్ ): "మేము చెప్పాం కాబట్టి నువ్వు వినాలి" అంటే ఈ పిల్లలు ఒప్పుకోరు. కానీ, అదే విషయాన్ని ఆప్యాయంగా, కారణాలతో (లాజిక్ ) వివరిస్తే... క్షణాల్లో తమను తాము మార్చుకోవడానికి సిద్ధపడతారు. 3. ప్రశ్నించే ధైర్యం (కరేజ్ టూ క్వశ్చన్ ): 'పెద్దలు చెప్పారు కదా అని మూసి ఉన్న కళ్లతో నమ్మేయడం' వీరి నైజం కాదు. తప్పు ఎక్కడున్నా, ఎంతటి పెద్దవారినైనా నిలదీసే ధైర్యం వీరికి ఉంది. ఈ ప్రశ్నించే తత్వమే సమాజంలో పారదర్శకతను తెస్తుంది. 4. న్యాయం కోసం గొంతుక (స్టాండ్ ఫర్ జస్టిస్ ): ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా---అది సుదూర దేశంలో ఉన్నా సరే---వెంటనే స్పందించే ఆరారే గుండె వీరిది. గాజాలో బాధితులైనా, సమాజంలో అణచివేతకు గురైనవారైనా... సోషల్ మీడియా వేదికగా నిరసన గళం విప్పేది ఈ తరం యువతే!

**అడుగు తడబడే వేళ... తోడుండాలి మనం!**

ప్రతి నాణేనికి రెండు వైపులా ఉన్నట్లే, ఈ తరానికీ కొన్ని బలహీనతలున్నాయి. సమాచార సముద్రంలో మునిగిపోతూ 'లక్ష్య రాహిత్యం' (పర్పస్లెసనెస్ )లో పడటం, సోషల్ మీడియాలో ఇతరుల గ్లామరస్ జీవితాలను చూసి పోల్చుకుంటూ కుంగిపోవడం', టెక్నాలజీలో బిజీగా ఉంటూ 'ఆధ్యాత్మికంగా, మానసికంగా ఒంటరి కావడం'... ఇవీ వీరిని వేధిస్తున్న సమస్యలు."పిల్లలు ఏ చెట్టు పండో కారు... మన ఇంట్లోనే పెరిగే విత్తనాలు! వారికి విమర్శలు, సుదీర్ఘమైన ఉపదేశాలు వద్దు... ప్రేమతో కూడిన మార్గదర్శకత్వం కావాలి."పెద్దలుగా మనం ఇవ్వాల్సింది ఏంటి?ఈ తరం ఆశాకిరణంగా మారాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కొన్ని అడుగులు ముందుకు వేయాలి: విశ్వాసంతో ముడిపెడదాం: పిల్లలకు కేవలం ధనం ఇచ్చి సరిపెట్టడం కాదు... జీవన సత్యాలను, దైవభీతిని (తాకవా ), నైతిక విలువలను నేర్పించాలి. డిజిటల్ క్రమశిక్షణ:ఫోన్ వాడకంలో నైతికతను పెంపొందించాలి. కళ్లు, మనసు కలుషితం కాకుండా కాపాడుకునే సంస్కారాన్ని ఇవ్వాలి. మంచి సాంగత్యం: దురలవాట్లకు దూరంగా ఉంచేలా... సామాజిక సేవ, సేవా సంస్థలు, మంచి మిత్రుల సర్కిల్‌తో వారిని అనుసంధానించాలి. నైపుణ్యానికి సమాజ స్పర్శ:వారికున్న డిజిటల్ స్కిల్స్, వీడియో మేకింగ్, క్రియేటివిటీని కేవలం డబ్బుల కోసమే కాకుండా... సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించేలా ప్రోత్సహించాలి.

**చివరిగా...**

నవతరం సమాజానికి సవాలు కాదు... అది వికసించబోయే అందమైన భవిష్యత్తు! విమర్శల గోడలు బద్దలు కొట్టి, పలకరింపుల వారధి నిర్మిద్దాం. ఈ 'జెన్ జీ' కేవలం మన ఇళ్లకే కాదు... రేపటి సమాజానికి, ఈ దేశానికి కళ్లల్లో వెలిగే తీపి వెలుగుగా మారుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు!

# సూరారం రోడ్డుకు గ్రీన్ సిగ్నల్

**రూ.15.50 లక్షలతో సూరారం సాయిబాబా నగర్‌కు సీసీ రహదారి**

**రహదారి సమస్యకు తెర.. ప్రజల్లో హర్షం - కొలన్ హన్మంత్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ మన్నెం రాజు - చేతుల మీదుగా శంకుస్థాపన..**



**కుత్బుల్లాపూర్, ప్రతినిధి ఆగస్టు 2 ( మీడియా టుడే):** సూరారం సాయిబాబా నగర్‌లో రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. రూ. 15.50 లక్షల వ్యయంతో నూతన సీసీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో శనివారం శంకుస్థాపన జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం సాయిబాబా నగర్ 14వ బ్లాక్ నుంచి ఇంటి నంబర్ 673 వరకు నూతన సీసీ రహదారి నిర్మాణానికి సుమారు రూ. 15 లక్షల 50 వేల సీఎంసీ నిధులు మంజూరయ్యాయి. స్థానికులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో నూతన సీసీ రహదారి నిర్మాణ పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు హనుమంతన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ మన్నెం రాజు, సాయిబాబా నగర్ డివిజన్ అధ్యక్షుడు హరికిరణ్, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గాఫ్ఫార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కరణ్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, యాసిన్, నాగేశ్వర్ రెడ్డి, చందు, సీతారాం రెడ్డి, అంజిరెడ్డి, సత్తిరెడ్డి, నరసింహా రెడ్డి, రాజు చారి, హరి, నజీర్, సందీప్, మహిళా నాయకులు అర్చన, సంతోషి, ప్రసన్న, స్వాతి, అరుణ, సువర్ణ, కుమారి, అనిత రెడ్డి పాల్గొన్నారు.

# మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాజీ ఎంపీ నామ సుడిగాలి పర్యటన

## -పరామర్శలు, ఆశీర్వాదాలు, పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బుగ్గవీటి శ్రీధర్ తండ్రి, ప్రముఖ వైద్యులు డా. బుగ్గవీటి సమత మామయ్య, రిటైర్డ్ ఇంజనీర్ బుగ్గవీటి కోటేశ్వరరావు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నామ, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు వియ్యంకుడు, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం, డా. గౌతమ్, కుటుంబ సభ్యులు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్‌రావు, వాకదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అటుపై చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. నర్సయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న నామ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అనారోగ్యం నుంచి కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం వైరా మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆపై మధిర పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుకలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పాల్గొని పావన్ శివచంద్రను ఆశీర్వదించారు. చివరగా ఇటీవల తన మాతృమూర్తిని కోల్పోయిన మాజీ వార్డు కౌన్సిలర్ ధీరావత్ మాధవి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మాజీ జడ్పీటీసీ సామినేని హరి ప్రసాద్, మాజీ దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, బిక్కి కృష్ణప్రసాద్, రావూరి శ్రీనివాసరరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరరావు, మోరంపూడి ప్రసాద్‌రావు, బంకా మల్లయ్య, వంకాయలపాటి లచ్చయ్య, మాదినేని దుర్గాప్రసాద్, వాకదాని కోటేశ్వరరావు, అబ్బూరి రామన్, వనమా చిన్ని, పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, నూకల వాసు,నూకల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, కారేపల్లి రామకృష్ణ, రంగా సింహాద్రి, రాయిడి భద్రయ్య, బాలాజీ, కొమ్మూరి కనకరత్నం, వేముల శివకృష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, యూఎస్‌కే ఖాసిం, వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, ఖాజా సైదులు, కొణతాలపల్లి సుజిత్, దారా కృష్ణ, కిషోర్, కేశ శ్రీనివాసరావు, నాళ్ల గంగాధర్, ఖాజా ప్రవీణ్ కుమార్, కోదుమూరు రవి, ఏదునూరి శ్రీనివాసరావు, వల్లభి శ్రీనివాసరావు, పగడాల రవి, నంబూరి రామారావు, మాదినేని లక్ష్మణ్, కోదుమూరు మోహన్, ఆకుల రాజు, ఏలూరు నరసింహారావు, అదూరి ప్రేమ్, నార్వనేని నారాయణ, మాలోజి రాజేష్, కొలగాని దేవరాజు, తెల్లాకుల శ్రీనివాసరావు, ముచ్చింతల కృష్ణా, కోలకాని నాగేశ్వరరావు, పాగి నాగార్జున, యండ్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో విజేతలకు సర్టిఫికెట్ల అందజేత

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 2 :**
ఆర్మూర్ పట్టణంలో ఆదివారం తైక్వాండో బెల్ట్ టెస్ట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేసినట్లు గ్రాండ్ మాస్టర్ భోజన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తైక్వాండో జిల్లా అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో జీవితం బాగుండాలంటే పాటించాల్సిన సూచనలను తెలియజేశారు. కరాటే నేర్చుకోవడంలో పిల్లలకు చిన్ననాటి నుండే ధైర్యాన్ని నింపుతున్న తల్లిదండ్రులను అభినందించారు. అలాగే జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన బాల బాలికలను ప్రశంసించారు. ఈనెల 8, 9, 10 తేదీలలో కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని తైక్వాండో జిల్లా అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్, తైక్వాండో జిల్లా జనరల్



సెక్రటరీ కరాటే భోజన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, కె.వి రమణ, వినోద్, దినేష్ రజనీష్ కిరాడ్, బ్యాంకు నవీన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ మున్సిపాలిటీలో మహంకాళి అమ్మవారి బోనాల సన్నిధిలో డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 2**

అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించిన మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాల్లో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్మెన్ శిరీష కృష్ణ రెడ్డి,అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ గారు, హజ్ కమిటీ మెంబెర్ మహమ్మద్ ముజీబ్ రుద్దీన్ స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రార్థించారు.

## "డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు" 2BHK ఇళ్ల కేటాయింపు పేరుతో నకిలీ ఉత్తర్వులు సృష్టించి మోసాలు

### నిందితుడి అరెస్ట్, 52 నకిలీ పత్రాలు స్వాధీనం



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 02:** హైదరాబాద్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం, మొఘల్‌పురా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో ప్రభుత్వ "డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు" 2బీఎఖ డిగ్నిటీ హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్లు కేటాయిస్తామని నమ్మించి నకిలీ కేటాయింపు ఉత్తర్వులు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న సయ్యద్ సల్మాన్ (27) ను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 52 నకిలీ/ఫోర్జరీ పత్రాలు మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితుడు కలెక్టరేట్ అధికారులతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మించి, 2బీఎఖ ఇళ్లు ఇప్పిస్తానని చెప్పి బాధితుల నుంచి డబ్బులు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సేకరించినట్లు వెల్లడైంది. అనంతరం ప్రభుత్వ ముద్రలతో కూడిన నకిలీ కేటాయింపు ఉత్తర్వులు తయారు చేసి అందజేసి, 50 మందికి పైగా అమాయకులను మోసం చేసి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ ఆపరేషన్‌ను జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. యాదేందర్, సబ్-ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ జాహిద్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మొఘల్‌పురా పోలీసుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. దర్యాప్తు కొనసాగుతోంది.


## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట ఆగస్టు 02. మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**
సూర్యాపేట జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ కేంద్రంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణంలో 43 వ వార్డుకు చెందిన నామ రాంబాయమ్మ కు సీనియర్ సిటిజన్ సభ్యత్వ నమోదు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి సుజాత, బిక్షమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప శ్రీనివాస్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 2 :**
హైదరాబాద్‌లోని స్వగృహంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి ఆయన జన్మదినం సందర్భంగా అయ్యప్ప ఫౌండేషన్ ఛైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సేవలో విశేష అనుభవం కలిగిన సీనియర్ నాయకుడు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన అందిస్తున్న సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అలాగే రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అవసరమైన సమయంలో మార్గనిర్దేశం చేసే నాయకుడిగా పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బుద్ధుని కర్మ సిద్ధాంతం ఆచరణీయమైనది

### - వర్షావాస్ కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలే



**ముధోల్, ఆగస్టు 02 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** :ప్రపంచానికి శాంతి, అహింసా మార్గాన్ని చూపిన తథాగత గౌతమ బుద్ధుని కర్మ సిద్ధాంతం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన జీవన విధానమని భారతీయ బౌద్ధ మహాసభ (బీఎస్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలే అన్నారు. మండల కేంద్రంలోని నాగార్జున నగర్ జేతవన్ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వర్షావాస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు దీపారాధన చేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గౌతమ బుద్ధుడు బోధించిన కర్మ సిద్ధాంతం మానవ జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి చేసే కర్మలకు తగిన ఫలితాలు ఉంటాయని, మంచి ఆలోచనలు, మంచి మాటలు, మంచి పనులతో జీవితం సార్థకమవుతుందని చెప్పారు. మనిషి తన ఆలోచనలు, మాటలు, చేతలపై నియంత్రణ కలిగి ఉండి సత్కర్మల ద్వారా సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలని సూచించారు. ద్వేషం, అసూయ, హింస వంటి చెడు భావాలకు దూరంగా ఉండి ప్రేమ, కరుణ, మైత్రి, సమానత్వం వంటి బౌద్ధ విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. బుద్ధుడు చూపిన మార్గం సమస్త మానవాళి శ్రేయస్సును కోరుకునే జీవన విధానమని, బుద్ధుని బోధనలను నిత్య జీవితంలో ఆచరించడం ద్వారా వ్యక్తిగత ప్రశాంతతతో పాటు సమాజంలో సౌభ్రాతృత్వం నెలకొంటుందని తెలిపారు. వర్షావాస్ కార్యక్రమంలో బుద్ధుని బోధనలపై ప్రత్యేక ప్రవచనం నిర్వహించగా, బౌద్ధ అనుచరులు బుద్ధవందన, ధమ్మవందన కార్యక్రమాల్లో పాల్గొని శాంతి, సామరస్యం, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు వాగ్మారే, ఎస్ఎస్‌డీ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ వాగ్మారే, అప్పారావు వాగ్మారే, భోగాజీ తంగానే, మహిళలు, యువకులు, స్థానిక బౌద్ధ అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి సాక్ష్యంగా... 28 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

### ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కొమరబండ లో 1997-98 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం..

### గురువులకు ఘన సన్మానం.. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న మిత్రబృందం




**కోదాడ, ఆగస్టు 02 (మీడియా టుడే)-:** స్నేహం కాలానికి అతీతమని మరోసారి నిరూపిస్తూ కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో ఆదివారం హృద్యమైన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా 1997--1998 విద్యాసంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దాదాపు 28 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. గురువులు కూడా విద్యార్థుల విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. సమ్మేళనంలో పాల్గొన్న వారు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనాటి సంఘటనలను పంచుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు, ప్రజాసేవలో కొనసాగుతున్న సహచరులు ఒకే చోట కలుసుకోవడంతో కార్యక్రమం భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సమాజానికి సేవ చేసే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఇదే తరహాలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, గురువులు, గ్రామ పెద్దలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. స్నేహబంధం చిరస్థాయిగా కొనసాగాలని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ జ్ఞాపికల కోసం గ్రూప్ ఫోటోలు దిగారు. కార్యక్రమం ఆప్యాయత, ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# భైంసా నర్సింహ నగర్ బుద్ధ విహార్‌లో ఘనంగా బుద్ధ వందన కార్యక్రమం

### - బంతే సాగర్ బోధి ధర్మ బోధనలు -- భారీగా పాల్గొన్న బౌద్ధ భక్తులు.




**భైంసా ఆగస్టు 02 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** పట్టణంలోని నర్సింహ నగర్‌లో ఉన్న బుద్ధ విహార్‌లో ఆదివారం బుద్ధ విహార్ టీం సభ్యుల ఆధ్వర్యంలో బుద్ధ వందన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంతే సాగర్ బోధి హాజరై బుద్ధుని బోధనలు, ధర్మం, కరుణ, అహింస, సమానత్వం వంటి విలువలను వివరించారు. కార్యక్రమానికి భైంసా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి బౌద్ధ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బుద్ధ వందనాల్లో పాల్గొన్నారు. త్రిశరణాలు, పంచశీల స్వీకరణతో పాటు బుద్ధునికి పుష్పాంజలి ఘటించి సామూహికంగా ధర్మ వందనలు చేశారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా బంతే సాగర్ బోధి మాట్లాడుతూ, గౌతమ బుద్ధుడు ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవతా విలువలను అందించిన మహానీయుడని అన్నారు. బుద్ధుడు చూపిన అష్టాంగ మార్గాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. కోపం, ద్వేషం, అసూయ వంటి చెడు భావాలను విడిచిపెట్టి దయ, కరుణ, సత్యం, సహనం వంటి సద్గుణాలతో జీవిస్తే సమాజంలో శాంతి నెలకొంటుందని చెప్పారు. అనంతరం బుద్ధుని జీవిత చరిత్ర, ఆయన బోధనలు, బౌద్ధ ధర్మం యొక్క ప్రాముఖ్యతపై ప్రత్యేక ధర్మ ప్రసంగం నిర్వహించారు. బుద్ధుని జీవితం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని, మానవ సేవే మహోన్నత ధర్మమని ఆయన వివరించారు. కార్యక్రమానికి హాజరైన బౌద్ధ ప్రజలు బుద్ధుని జీవిత విశేషాలను ఆసక్తిగా ఆలకించి ధర్మ సందేశాలను తెలుసుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఘూర్కే ప్రవీణ్ కుమార్, అనురాధ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధ విహార్ టీం సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. చివరగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. బౌద్ధ ధర్మ ప్రచారం, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

# పోలీస్ నియామకాల్లో యాదాద్రి జిల్లాకు అన్యాయం

### ఖాళీలు గుర్తించి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలి ఏఐవైఎఫ్




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు02: రామన్నపేట,ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాకు ఖాళీలు కేటాయించకపోవడం జిల్లా నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకులు విమర్శించారు. రామన్నపేటలో ఆదివారం ఎర్ర రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఏఐవైఎఫ్ 12వ మండల నిర్మాణ మహాసభలో జిల్లా అధ్యక్షుడు ఏల్లంకి మహేష్, జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ, జూలై 29న విడుదలైన పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో కోడ్--21 (సివిల్ కానిస్టేబుల్), కోడ్--22 (ఏఆర్ కానిస్టేబుల్) పోస్టులకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక్క ఖాళీ కూడా చూపకపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. 317 జీవో అమలు సమయంలో ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లను యాదాద్రి జిల్లాకు కేటాయించారని, అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పటికీ వారిని సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో జిల్లాలో వాస్తవిక ఖాళీలు కనిపించకుండా పోయాయని పేర్కొన్నారు. ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుళ్లను వెంటనే వారి స్థానిక కేడర్లకు బదిలీ చేసి, యాదాద్రి భువనగిరి జిల్లాలోని వాస్తవ ఖాళీలను గుర్తించి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థి,యువతపై జరిగిన లాఠీచార్జిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్య,వైద్య రంగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 8,9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ యువజన ప్రదర్శన, బహిరంగ సభలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కల్లెం స్వామి, ఉపాధ్యక్షుడిగా వినయ్, ప్రధాన కార్యదర్శిగా రచ్చ దయాకర్,సహాయ కార్యదర్శిగా కొత్త లింగస్వామి, కోశాధికారిగా ఊట్కూరి శ్రీనును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నయీం, జిల్లా కోశాధికారి సాయి, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి,పాండు, వీసం గాలయ్య,నాగరాజు, సంగిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### స్నేహితుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల గురువులకి సన్మానం



**జగిత్యాల మీడియా టుడే - ఆగస్టు 2**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేట్ గవర్నమెంట్ హై స్కూల్ 1985-86 సంవత్సరం స్నేహితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జగిత్యాల పట్టణంలో నీ పిఎంఆర్ గ్రాండ్ బంకెట్ హాల్లోఆదివారం రోజు సంబరాలు అంబరాన్ని అంటినాయి. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులు కలవడంతో పాటు వారికి చదువు నేర్పిన గురువులను గౌరవంగా పిలుచుకొని సన్మానించి గురువుల ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గురువులు కైలాసం, రాజమౌళి, మల్లేశం , సుదర్శన్ రావు పాల్గొని అప్పటి మధుర స్మృతులు మళ్లీ నెమరు వేసుకుంటూ వేడుకకు వన్నె తెచ్చారు. ఆర్గనైజర్లు పడకంటి రమేష్, శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం దాదాపు 45 మంది కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని గురువుల సత్కారాలతో, గురువులు అందించిన విలువలతో వివిధ వృత్తులలో రాణిస్తున్నామని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా కాలక్షేపం చేసి పాత అనుభూతులను మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కౌడిపల్లి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

### సర్పంచ్ చంద్రం కృష్ణగౌడ్, పర్యవేక్షణలో ఆలయశీ వద్ద భారీ ఏర్పాట్లు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ఆగస్టు 02,( మీడియా టుడే)**
కౌడిపల్లిలో ఆదివారం పోచమ్మ, ఎల్లమ్మకు బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాడ మాసం అందులో మూడో ఆదివారం కావడంతో కౌడిపల్లి గ్రామస్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో గడపగడపకా బోనం ప్రతిఏటా నిర్వహించే విధంగా ఈ సంవత్సరం మరింత ఘనంగా పోతరాజుల విన్యాసాలు, బ్యాండ్ మేళాలు, డీజే చెప్పుల నడుమ కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఆలయం వద్ద భారీ కటౌట్లు రంగురంగుల విద్యుత్ దీపక్రాంతులు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే అమ్మవారి ఆలయం వద్ద భక్తులతో రద్దీగా మారింది. గ్రామస్తులంతా బోనాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించి పోచమ్మ ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని బోనాలను సమర్పించారు. అనంతరం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, మాట్లాడుతూ... గ్రామస్తులంతా కలిసి ప్రతి సంవత్సరం ఇలాగే గ్రామదేవతలకు బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ట్రాఫిక్ అంతరాయం కాకుండా పోలీస్ సిబ్బందితో ఎస్ ఐ అమరేందర్, ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ సొసైటీ అక్రమాలపై జిల్లా అధికారులే తేల్చారు

### 'ప్రగతి' ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించడమే - సొసైటీ డైరెక్టర్లు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 2**
రామాయంపేట, : కోనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో జరిగిన ఆర్థిక అక్రమాలపై జిల్లా అధికారులు ఇప్పటికే విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించారని, అలాంటి పరిస్థితుల్లో సొసైటీ అభివృద్ధి పథంలో ఉందంటూ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని సొసైటీ డైరెక్టర్లు ఆరోపించారు. ఆదివారం రామాయంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు మామిడి సిద్ధిరాములు, నందు మహిపాల్ రెడ్డి, గడ్డం సురేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు షాదుల్లా, సాగర్ మాట్లాడారు. సొసైటీలో కోట్ల రూపాయల ఆర్థిక అక్రమాలు జరిగినట్లు జిల్లా అధికారుల విచారణలోనే వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు. ఈ వ్యవహారం గతంలో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారి పలు మీడియా సంస్థల్లో కథనాలు ప్రచురితమయ్యాయని గుర్తు చేశారు. రైతుల పేరుతో ప్రభుత్వ బ్యాంకుల నుంచి రూ. 6 కోట్లకు పైగా రుణాలు తీసుకున్న అనంతరమే నిధుల దుర్వినియోగం బయటపడిందని ఆరోపించారు. ఈ అక్రమాల కారణంగా సొసైటీ అప్పుల ఊబిలో కూరుకుపో యిందని, చివరకు రైతులే తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీకి సంబంధించిన బకాయిలు ఇప్పటికీ పూర్తిగా చెల్లించకుండానే అభివృద్ధి పేరుతో ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఆదర్శ సహకార సంఘంగా పేరొందిన కోనాపూర్ సొసైటీ, ఆర్థిక అక్రమాల కారణంగా అపఖ్యాతి పాలైందని పేర్కొన్నారు



. సొసైటీ ఆర్థిక వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత తీసుకురావాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి అక్రమాలకు బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జోరుగా వరినాట్లు

### వరి నాటుకు పొలం సిద్ధం చేస్తున్న రైతు

**బెజ్జూరు/కౌటాల, ఆగస్టు 2**
జిల్లాలో వరినాట్లు జోరందు కున్నాయి. వరుస వర్షాలతో సాగుకు ఆటంకాల్లేవని రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రుతుపవనాల ఆలస్యం, ఎల్‌నినో ప్రభావంతో జూన్ నెలంతా డీలా పడిన రైతుల్లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఆశలు నింపాయి. వారం రోజుల క్రితం లోటు వర్షపాతం నమోదుకాగా, వరుస వర్షాలు జిల్లాలో పంటల సాగుపై రైతుల్లో ఆశలు పెరుగుతు న్నాయి. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా సాగు పనులు ఊపందుకున్నాయి.

**56వేల ఎకరాల్లో వరి సాగు..**
జిల్లాలో 56వేల ఎకరాల్లో వరి పంట సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. గత వారం క్రితం వరకు సరైన వర్షాలు లేక ఇక సాగు ఆశలు వదులుకోవాల్సిందేనని అనుకున్న రైతుల్లో ఎట్టకేలకు అన్నదాక కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది. జిల్లాలో మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వరినాట్లు జోరందుకున్నాయి. జూన్, జూలై నెలలో వర్షాలు లేక రైతులు వరినారు వేసేందుకు భయపడ్డారు. వరినార్లు కూడా ముదిరిపోవడంతో పాటు ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల వైపు వ్యవసాయ అధికారులు మళ్లించే ప్రయత్నాలు చేశారు. జిల్లాస్థా యిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కానీ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మళ్లీ వరిపంట సాగుపై ఆశలు రేకెత్తించాయి.

**- చెరువులకు జలకళ..**



ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు వర్షం నీటితో కళకళలాడుతున్నాయి. జిల్లాలో 563చెరువులు ఉన్నాయి., ఇందులో 100ఎకరాలకుపైగా ఉన్న చెరువులు 147, 100ఎకరాలలోపు 416చెరువులు ఉన్నాయి. వరుస వర్షాలతో చెరువులు మత్తడి పడుతున్నాయి. అన్ని చెరువులు నీటితో కళకళలాడుతుండడంతో వరిసాగుపై రైతుల్లో ఆశలు చిగురింపజేశాయి. చెరువులు, కుంటలు, వాగుల్లో వర్షం నీరు చేరడంతో భూగర్భజలాలు పెరుగు తున్నాయి. ఏకదాటిగా కురిసిన వర్షాలకు సాగు పనులు జోరందుకోవడంతో రైతన్నల్లో ఆశలు వెల్లువెత్తుతున్నాయి.

# సన్న బియ్యం పక్కదారి

### జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

### - సరిహద్దులు దాటించేస్తున్న అక్రమార్కులు



**ఆసిఫాబాద్, ఆగస్టు 2**
: జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని సైతం అక్రమార్కులు వదలం లేదు. గతంలో రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారు. లబ్ధిదారులు వాటిని తినలేక వ్యాపారులకు విక్ర యించే వారు. కానీ ఇటీవల కాలంలో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. దీంతో రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులు బియ్యం తీసుకుంటున్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభంలో లబ్ధిదారులు వాటిని తినడానికి వినియోగించారు. ఇటీవల కాలంలో మళ్లీ అక్రమార ?కులకు విక్రయిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. లబ్ధిదారుల నుంచి పలువురు అక్రమార్కులు రాయితీ బియ్యం కొనుగోలు చేస్తూ మహారాష్ట్రకు తరలిస్తున్నా రు. బహిరంగాగానే ఆటోలు, ద్విచక్రవాహనాలపై తరలిస్తున్నా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాత్రం నామమాత్రంగా దాడులు చేపడుతున్నారు. దీంతో ఈ అక్రమ వ్యాపారానికి తెరపడడం లేదు. పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యాన్ని జిల్లాలోని కొందరు అక్రమార్కు లు అడ్డదారిలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న రాయితీ బియ్యం కొంతమంది వ్యాపారులకు కాసులు కూడబెడుతోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని కొందరు తినలేక మార్కెట్‌లో విక్రయించేవారు. సన్నరకం బియ్యం ఇవ్వడం ప్రారంభించాక కొన్ని రోజులు ఈ వ్యాపారం తగ్గిపోయింది. కానీ ఇటీవల కాలంలో మళ్లీ అక్రమ వ్యాపారం జోరందుకుంది. అధికారుల తనిఖీల్లో పట్టుబడి కేసు లు నమోదైనా అక్రమార్కులు తగ్గడం లేదు. వీరికి కొందరు రేషన్ డీలర్లు సైతం సహక రిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి కిలో రూ.14 నుంచి 18 వరకు కొనుగోలు చేసిన బియ్యాన్ని అక్రమంగా వాహనాల్లో మహారాష్ట్రకు తరలించి కిలో రూ. 30 నుంచి 35కు విక్రయిస్తున్నారు. పలు కాలనీలు, ఇళ్లలో కొనుగోలు చేసిన బియ్యాన్ని గుట్టుగా దాచి రాత్రివేళల్లో వాహ నాల్లో లోడ్ చేసు కొని తరలిస్తున్నారు. ప్రతి నెలా అధికారులు రేషన్ దుకానాలను తనిఖీ చేయాల్సి ఉంది. కానీ ఇటీవల తనిఖీలు చేయడం లేదని చెబుతున్నారు.

**- జిల్లాలో 1,39,773 కార్డుదారులు..**
జిల్లాలో మొత్తం 300 రేషన్ దుకాణాల పరిధిలో 1,39,773 కార్డుదారులు ఉన్నారు. ప్రతి నెలా కార్డుదారులకు 4,570 మెట్రిక్ టన్నుల క్వింటాళ్ల సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. జిల్లాలో నిత్యం బియ్యం దందా కొనసాగుతూ ఏదో ఒక చోట పట్టుబడుతున్నా రేషన్ బియ్యం అక్రమ రవా ణా మాత్రం ఆగడం లేదు. కాగజ్‌నగర్ మండలం లోని భట్టుపల్లి వద్ద ఈ నెల 7న ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల లబ్దిదారుల నుంచి వీటిని సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నా రని అధికారులు గుర్తించారు. 10 బస్తాలలో సమా రు 4.97 కింటాళ్ళ బియ్యంతో కూడిన ఆటోను సీజ్ చేశారు. ఈ నెల 10న కాగజ్‌నగర్ మండలంలోని డాడానగర్ ఏరియాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు. రెండు ఆటోల్లో అక్రమంగా తరలిస్తున్న 11.20 క్వింటాళ్ల బియ్యంతో పాటు ఆటోలను సీజ్ చేసి నిందితులపై 6ఏ కేసు నమోదు చేశారు సిర్పూర్ మండలం టోంకిని వద్ద ఈనెల 12న మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా ర్లు పట్టుకున్నా రు. 15 బస్తాల్లో సుమారు 6.20 కింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొని ఆటో, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.

**- కఠిన చర్యలు తీసుకుంటేనే..**
సన్న బియ్యం పక్కదారి పట్టకుండా పౌరసరఫ రాల శాఖ కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్ప టికే అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడమే కాక లబ్ధిదారులు బియ్యాన్ని అమ్ముకున్నట్లు తెలిస్తే కేసు నమోదు చేయడమే కాక రేషన్ కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. బియ్యం అమ్మిన, కొను గోలు చేసిన వారిపై కేసులు పెడుతామని చెబుతు న్నారు. ఈ క్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. కానీ ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే తనిఖీలు ముమ్మరం చేయడంతోపాటు రేషన్ దుకాణాలపై పైన సైతం నిఘా పెట్టాలని పలువురు సూచిస్తు న్నారు. కానీ ప్రభుత్వం, అధికారుల అంచనాలను తల కిందులు చేస్తూ కొందరు వ్యాపారులు సన్నబియ్యం పక్కదారి పట్టిస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యంతో లక్షలు కొల్లుగొట్టిన వ్యాపారులు ఇప్పుడు సన్నబియ్యం కావడంతో ప్రణాళికతో పక్క దారి పట్టిస్తున్నారు. దొడ్డు బియ్యం కన్నా ఎక్కువ డబ్బులు ముట్ట చెబు తుండడంతో లబ్ధిదారులు అమ్ముకుంటున్నట్లు చెబు తున్నారు. అధికారులు మహారాష్ట్ర సరిహద్దు ప్రాం తాల్లో నిరంతరం తనిఖీలు చేపట్టం ద్వారా బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

# అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష

**మీడియా టుడే న్యూస్ ఆగస్టు 2:చిన్నంబావి**



చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు సర్పంచులు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుధ్యం, జల సంరక్షణ, ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర అంశాలపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

# ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 02.**
ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. మొదట సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలోని దుర్గమ్మ, పోచమ్మ ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి స్వయంగా బోనాలు సమర్పించి భక్తులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బ్రహ్మచారి, గ్రామ నాయకులు పాల్గొన్నారు. తర్వాత సదాశివపేట పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం నాయకుడు శేఖర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్‌నగర్ కాలనీలో పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మధు, కాలనీ నాయకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# కేఎల్ఆర్ ఉచిత ప్రజా సేవా కేంద్రాన్ని ప్రారంభించిన సామిడి గోపాల్ రెడ్డి



మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ప్రజా సేవా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జటావత్ రవి నాయక్, గుమ్మాల రవీందర్ రెడ్డి, దిరావత్ స్వామి నాయక్, వరికుప్పల శివ, ఆలేటి గిరిబాబు, గుడ్డేటి నరసింహ, కేతావత్ చిన్న తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ ప్రభుత్వ సేవలను ఉచితంగా అందించేందుకు ఈ ప్రజా సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కేంద్రం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నవాబుపేటలో వైభవంగా మహంకాలమ్మ,పోచమ్మ బోనాలు

### భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు..

### గ్రామంలో పండుగ వాతావరణం,పోటెత్తిన భక్తులు




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 02**
చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం మహంకాలమ్మ, పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఏటా నిర్వహించే ఈ బోనాల పండుగను ఈసారి పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించారు భక్తులు మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి,నెత్తిన బోనాలతో అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు .డప్పుచప్పుల్లు శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతలతో గ్రామంలోని పురవీధులు మారుమోగాయి. గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు,ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డిలు స్వయంగా ఉత్సవాల్లో పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజలంతా చల్లగా ఉండాలని అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్.పాలక వర్గం మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుల్ల రాజు రజిత,ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు పిల్లి తిరుపతి,రాణా ప్రతాప్ సింగ్,బోయిని వేణుగోపాల్, గొట్టే రఘుబాబు,బోయిని వెంకవ్వ,పోలవేని రజిత,ఏడెల్లి సుజాత,గ్రామస్తులు కాంతాల రాజేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,గూళ్ల కనకయ్య,కాంతాల సరోజన, అఖిలభారత రజక సంఘం రాష్ట్ర నాయకులు వరుకోలు రవీందర్,వరుకొలు సారయ్య,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103